ఈనాడు
కడప
సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు

ఉంటామయ్యా... ఉండ్రాళ్లయ్యా



మైదుకూరు : పట్టణం నుంచి నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



కడప : బచ్చుంపల్లి చెరువులో బాలగణేషుడి నిమజ్జనం


మరిన్ని చిత్రాలు 16లో

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలో వినాయక నిమజ్జనోత్సవం ఆదివారం భక్తి శ్రద్ధలతో సాగింది. కడప నగరంలో వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలాయి. వీధుల్లో మేళతాళాల ధ్వనులు, యువత నృత్యాల మధ్య ఉత్సవ సంబరం అంబరాన్ని తాకింది. ప్రొద్దుటూరు, మైదుకూరు, పులివెందుల, కమలాపురం, బద్వేలు, రాజంపేట, రాయచోటి తదితర ప్రాంతాల్లో లంబోదరుడి విగ్రహాలను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో స్థానికంగా ఉన్న వంకలు, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నృత్యాలు అలరించాయి. పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

కంప్యూటర్ విద్య.. మిథ్య 11



తెదేపాలో కొరవడిన 'సమన్వయం' 15



108.. వసూల్‌రాజు

ఉచిత సేవల్లో వసూళ్ల పర్వం

◆ ఉద్యోగి ఇష్టారాజ్యం ◆ యంత్రాంగం చోద్యం

108.. ఆపత్కాలంలో ఆదుకునే ఆపన్నహస్తం. అనుకోని ఘటనల్లో బాధితులు, సహాయకులకు ఠక్కున గుర్తొచ్చే వాహనం. పదుల సంఖ్యలో బాధితులను తక్షణ సేవలతో సురక్షితంగా ఆస్పత్రులకు తరలించే ఈ వాహనాలు జిలా అంతటా విస్తరించి ఉన్నాయి. ఈ వాహనాలను చూస్తే జనంలో కొండంత ధైర్యం, తెలియని ఆత్మబలం సమకూరుతోంది. గత ముఖ్యమంత్రి వై.ఎస్. ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ తక్కువ సమయంలోనే బాగా ప్రాచుర్యం పొందింది. ఉన్నతాశయంతో రూపుదిద్దుకున్న ఈ వాహన సేవలకు సంబంధించి జిల్లాలో ఒక ఉద్యోగి వ్యవస్థనే శాసించే స్థాయిలో చక్రం తిప్పుతూ బాధితుల నుంచి అక్రమంగా భారీగా దండుకోవటం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

పూర్తి కథనం 7లో

రాయలసీమ.. పౌరుషం, ఆతిథ్యానికి పెట్టింది పేరు. అందులోనూ కడప జిల్లా.. అభిమానానికి పుట్టినిల్లు. తినడానికి తిండి లేకున్నా ఇంటికొచ్చిన అతిథికి చల్ల తాపి పంపించే మర్యాద ఈ ప్రాంతం సొంతం. సిరిసంపదలున్నా లేకున్నా ఆత్మీయుణ్ని ఆదరించి సత్కరించి పంపడం ఈ గడ్డకే సొంతం. అలాంటి జిల్లాలో గండికోట గొప్పతనం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలనాటి రాజుల పౌరుషానికి, ప్రకృతి రమణీయతకు నిలువెత్తు నిదర్శనంగా చారిత్రక చిహ్నంగా అలరారుతోంది. ప్రపంచస్థాయిలో పేరొందిన వారసత్వ కట్టడంగా అలరారుతోంది. అలాంటి గండికోటలో ఆశించిన అభివృద్ధి కనిపించదు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా శిథిల భవనాలు, పిచ్చిమొక్కల మధ్యన కట్టడాలు కళా విహీనంగానే కనిపిస్తూ చూపరులకు ఆవేదన కలిగిస్తాయి. ఈ నేపథ్యంలో దీని అభివృద్ధికి ప్రభుత్వ పరంగా కొన్ని చర్యలు చేపట్టాలని సంకల్పించారు.



ఆహ్లాదాన్ని పంచే పెన్నాలోయ

గండికోటలో ఘనమైన ఆతిథ్యం

- సామాజిక భాగస్వామ్యం
- రాష్ట్ర ప్రభుత్వ చొరవ
- గ్రామమే విడిదికేంద్రం
- ఎంపిక చేసిన ఇళ్లలో అదనపు సౌకర్యాలు
- రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు



గండికోట వద్ద ఆకర్షణీయంగా ఉన్న జుమ్మా మసీదు

ఈనాడు, కడప

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండేళ్ల క్రితం గండికోటను సందర్శించారు. ఈ సందర్భంగా గండికోటను బృహత్తరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రత్యేక నిధులు వెచ్చిస్తామని పేర్కొన్నారు. గండికోట వద్ద పెన్నా లోయ.. అమెరికాలోని గ్రాండ్‌కెన్యాన్‌ను పోలి ఉందని, అదేస్థాయిలో అక్కడి మాదిరి గాజు వంతెన నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇవన్నీ నెలల తరబడి పత్రాలకే పరిమితమయ్యాయి. రోడ్డు నిర్మాణం మాత్రమే అరకొరగా జరిగింది. చివరకు గండికోట ఉత్సవాల నిర్వహణ పరంగానూ నిర్లక్ష్యం కనిపించింది. తొలిఏడాది మినహా గతేడాది పలుమార్లు వాయిదా వేసి చివరకు మొక్కుబడిగా ముగించారు. ఇలా అడుగడుగునా దగాకు గురైన గండికోటకు ప్రస్తుతం మంచిరోజులు వచ్చాయి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రప్రభుత్వం అడుగేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతానికైతే కోట పరిసరాల్లో సరైన సౌకర్యాలు లేవు. మరుగుదొడ్లు, తాగునీటికీ దిక్కులేకుండాపోయింది. పురావస్తుశాఖ నిబంధనలతో కొత్త నిర్మాణాలు చేపట్టడానికి సమస్యలెదురవుతున్నాయి. ఈ స్థితిలో ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సంకల్పించింది. ప్రస్తుతం యాత్రికుల అవసరాలకు తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తాగునీటి వసతి కల్పించటానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కోట, మసీదు ప్రాంతాల్లో పిచ్చిమొక్కల తొలగింపుతోపాటు.. వల్లె వేస్తున్నారు. కోట చుట్టూ అందమైన ఉద్యానవనాన్ని తీర్చిదిద్దేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇక్కడ శాశ్వత ఉద్యానాన్ని ఏర్పాటు చేయడానికి పురావస్తు నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో ప్రత్యేకంగా టెర్రస్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. మట్టి,

- మిగతా 7లో



ఆర్టీసీ బస్టాండు వద్ద వరద కాలువను తలపిస్తోన్న వర్షపునీరు

నిధుల మునక దారి కనపడక

- చెరువులా మారుతున్న ఆర్టీసీ బస్టాండు మార్గం
- సెలయేళ్లను తలపిస్తున్న నగర ప్రధాన రహదారులు

'ఇది చెరువు కాదు.. కడప ఆర్టీసీ బస్టాండు - కోటిరెడ్డి కూడలి మధ్య గల ప్రధాన రహదారి. . వానొచ్చిన ప్రతిసారి జిల్లా న్యాయ స్థాన సముదాయాలు మొదలుకుని ఆర్టీసీ బస్టాండు వరకు ప్రధాన రహదారిపై కనీసం మూడడుగుల లోతున నీళ్లు నిలుస్తున్నాయి. 2010 నుంచి 2016 వరకూ వర్షాలు కురిసిన ప్రతిసారి ఈ మార్గం జలమయం అవుతూనే ఉంది. 2016 ఆగస్టులో అప్పటి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు కడప నగరానికి వచ్చిన రోజునే భారీ వర్షం కురిసింది. ఆ వర్షానికి ఆర్టీసీ బస్టాండు మార్గం సెలఏరులా మారింది. మంత్రి ఈ సెలయేరును చూడటానికి మందీ మార్బలంతో నగరపాలక కమిషనర్

- మిగతా 7లో



కల్వర్టు మునిగేలా నిలిచిన వర్షపునీరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొర్లకుంట(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే : మండల పరిధిలోని కొర్లకుంట వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుజ్జల వీరేష్(33) మృతి చెందాడు. వీరేష్‌ది మంగంపేట గ్రామం. అయితే అతను రోజు పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనోపాధి పొంది కుటుంబాన్ని పోషించుకుంటూ జీవించేవాడు. ఆదివారం కొర్లకుంట గ్రామంలో పెయింటింగ్ పనిచేసి సాయంత్రం ద్విచక్రవాహనంలో ఇంటికి వెళ్తుండగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్దకు రాగానే తిరుపతి నుంచి కడపకు వెళ్లే కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొటింది. ఈ ప్రమాదంలో వీరేష్ గాల్లోకి ఎగిరి పక్కన పడ్డారు. అదే సమయంలో అతనిపై మరో కారు ఎక్కి వెళ్లిపోయింది. దీంతో వీరేష్ అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై ప్రదీప్‌నాయుడు తెలిపారు. వీరేష్ మృతితో ఇంటి దీపం ఆరిపోయిందని బాధితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనా స్థలాన్ని కోడూరు సీఐ సాయినాథ్ పరిశీలించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరిస్తున్న సీఐ, ఎస్సై, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి (అంతర్ చిత్రంలో)

యోవేవి అధికారులపై గవర్నర్‌కు ఫిర్యాదు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: జిల్లాలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అఫ్లియేషన్‌కు సంబంధించిన యోవేవి అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని, ఇదే విషయంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు అభాయుస జిల్లా అధ్యక్షుల కొమ్మద్ది ఈశ్వరయ్య ప్రకటనలో తెలిపారు. అనేక డిగ్రీ కళాశాలలు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి, అఫిలియేషన్ పొందారని, ఇందుకు గాను యోవేవి అధికారులు ముడుపులు పొందారని ఆరోపించారు. విశ్వవిద్యాలయ అధికారుల అక్రమాలపై విచారణ జరిపేంత వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

క్రీడా దినోత్సవ సంబరాలు ప్రారంభం

డీఎస్ఏ మైదానంలో ఉత్సాహంగా పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం డీఎస్ఏ మైదానంలో డీఎస్‌డీవో ఉమాశంకర్ క్రీడల పోటీలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా హాకీ కార్యదర్శి సుభాన్ బాషా మాట్లాడుతూ.. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉజ్వల భవితకు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల ఇష్టాయిష్టాలను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపై ఉందన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంతో మంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటారని గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా క్రీడాకారులు రాణించాలని సూచించారు.



హాకీ ఆడుతున్న క్రీడాకారులు

జిల్లాలో వర్షపాతం నమోదు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షపాతం నమోదైంది. కలసపాడులో అత్యధికంగా 41 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జమ్మలమడుగులో 12.2, మైలవరంలో 6.6, పెద్దముడియంలో 28.2, ప్రొద్దుటూరులో 8.4, చాపాడులో 6.4, దువ్వూరులో 22.4, మైదుకూరులో 14.2, రాజుపాలెంలో 33.6, కడపలో 16.2, వల్లూరులో 16.8, సీకేదిన్నెలో 15.2, చెన్నూరులో 7.8, ఖాజీపేటలో 4.4, కమలాపురంలో 20.6, ఎర్రగుంట్లలో 12.8, సంబేపల్లెలో 12.0, గాలివీడులో 9.4, నందలూరులో 22.6, పెనగలూరులో 15.8, కోడూరులో 5.4, ఓబులవారిపల్లెలో 4.2, పుల్లంపేటలో 1.4, చిట్వేలిలో 7.0, పోరుమామిళ్లలో 32.2, బీ.కోడూరులో 32.4, బద్వేలులో 29.0, గోపవరంలో 22.0, కాశీనాయనలో 30.2, బీమఠంలో 32.4, సిద్దవటంలో 16.2, అట్లూరులో 15.0. ఒంటిమిట్టలో 25.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

విభజన హామీల కోసం ఉద్యమాలు

భాకమా కేంద్ర కమిటీ సభ్యులు



మాట్లాడుతున్న భాకమా కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్



హాజరైన నాయకులు, కార్యకర్తలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన సమయంలో అనేక హామీలు ఇచ్చారు. ఇంత వరకు హామీల అమలు జరగలేదు. విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేపడుతున్నట్లు భాకమా కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్ తెలిపారు. ఆదివారం కడపలోని పార్టీ కార్యాలయంలో జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతాలపై ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదని అన్నారు. విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలను ముఖ్యంగా అధికంగా ఆదుకుంటామని చెప్పారు. ఇంత వరకూ పట్టించుకోకపోవడం దుర్మార్గమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని మండల, నియోజకవర్గ ప్రాంతాల్లో సదస్సులు, సెమినార్లు నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. సమావేశంలో రామ్మోహన్, చంద్రశేఖర్, సుబ్బమ్మ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు కార్మికుల సమ్మె నోటీసు ర్యాలీ

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న బయటి, పొరుగు సేవల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కడపలో సమ్మె నోటీసు అందిస్తున్నామని, భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని యూఈసీడబ్ల్యూయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం కడపలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ట్రాన్స్‌కో సీఈ, ఎస్ఈ, ఏపీడీసీఎల్ ఎస్ఈలకు సమ్మె నోటీసు ఇస్తున్నామని చెప్పారు. 220 కేవీ ఉప కేంద్రం నుంచి విద్యుత్తు భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, కార్మికులు అందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణాలో మాదిరిగా కార్మికులను రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఇలా అనేక సమస్యల పరిష్కారానికి సమ్మెలోకి వెళ్తున్నామని చెప్పారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు శ్రీనివాసులు

బీమా ప్రీమియంపై జీఎస్టీ వద్దంటూ సంతకాల సేకరణ

అరవిందనగర్, (న్యూస్‌టుడే, కడప): జీవిత బీమా ప్రీమియంపై జీఎస్టీని అమలు చేయ వద్దంటూ ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా నగరంలోని పలు ప్రాంతాల్లోనూ ముఖ్యఅధికారుల ఇళ్ల వద్ద సంతకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, పింఛనుదారుల సంఘం నాయకుడు నెల్సన్, మహిళా సంఘం కన్వీనర్ పారిజాతమ్మ మాట్లాడుతూ.. బీమాను ఒక సేవగా మాత్రమే చూడాలే తప్ప మరే కోణంలో ఆలోచించవద్దన్నారు. వీరికి జీఎస్టీ వేయడం సరైన నిర్ణయం కాదన్నారు. గతంలో సర్వీసు టాక్స్ పేరుతో వసూలు చేస్తున్న ప్రీమియంపై పన్నులు మరింత పెంచి జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం వసూలు చేయడం తప్పని, ఆ భారమంతా పాలసీదారులపై పడుతుందన్నారు. తక్షణమే కేంద్ర స్పందించి ప్రీమియంపై మినహాయింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రఘు, శ్రీవాణి, పద్మావతి, వసుంధర, చంద్రకళ, స్వర్ణకుమారి, అవధానం శ్రీనివాసులు, పక్కీరయ్య, నరసయ్య,శ్రీనివాసకుమార్, కళ్యాణ్‌కుమార్, దావూద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు చేస్తున్న ఉద్యోగులు

1న మిలియన్ మార్చ్

కడప విద్య, న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పింఛన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడ కేంద్రంగా సీపీఎస్ రద్దు కోసం మిలియన్ మార్చ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఏపీసీపీఎస్ఈఏ అధ్యక్షుడు జనార్ధనరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు తరలిరావాలన్నారు. 2004 తరువాత ఉద్యోగ విధుల్లో చేరిన వారందరికీ సీపీఎస్ వర్తిస్తుందని దీన్ని రద్దు చేసుకుంటే తప్ప జీవితాల్లో ప్రశాంతత ఉండదని తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : రాజంపేట నుంచి కడపకు వెళ్లే మార్గంలో పట్టణ శివార్లలోని తిరుమల మద్యం దుకాణం వద్ద శనివారం రాత్రి ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు మన్నూరు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన నడచుకుంటూ వెళుతుండగా నందలూరు మండలం అరవపల్లెకు చెందిన మల్లికార్జున అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై నందలూరుకు వెళుతూ బలంగా ఢీకొట్టినట్లు చెప్పారు. ప్రమాదంలో వాహనచోదకుడితో పాటు గుర్తు తెలియని వ్యక్తి గాయపడినట్లు తెలిపారు. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడన్నారు. మృతుడి వయసు 45 సంవత్సరాలు ఉంటుందన్నారు. చొక్కా కాలర్ దగ్గర బాలజీ టైలర్స్, బద్వేలు అన్న చిరునామా తప్ప మరే ఆనవాళ్లు లేవని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: కడప ఎంపీ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ సురేష్‌బాబు, కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషాలు భారీ కేకును కోసి ఎంపి జన్మదిన వేడుకులను నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాకా సురేష్, ఎంఎల్ఎన్ సురేష్, బాలస్వామిరెడ్డి, రామ లక్ష్మణరెడ్డి, బాబు, చైతన్య, బోలా పద్మావతి, అన్సర్ ఆలీ, నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మామిడి సిరులు తీసుకొచ్చేనా

'మొక్క'బడి తీరుతో... ఉపాధి దూరం!

నిరుపేదలకు ఆస్తిని సమకూర్చాలి. దానిద్వారా స్థిర ఆదాయం వచ్చేలా చూడాలి. శ్రమజీవుల కళ్లలో కాంతులు చూడాలి. బడుగు, బలహీన వర్గాల్లో వెలుగులు నింపాలి. దీర్ఘకాలిక ఫలసాయంతో ఆర్థికంగా పురోగతి సాధించాలనే సదాశయంతో పండ్ల తోటల సాగు పథకానికి శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ప్రగతి తీరు చూస్తే మాత్రం అడుగు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్నట్లు ఉంది. సంప్రదాయ పంటల సాగుతో కర్షకులు నష్టాల పాలవుతున్నారు. ప్రకృతి విపత్తులు మరింత కుంగదీస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటలవైపు సన్న, చిన్నకారు రైతులను నడిపించాలని ప్రభుత్వ సంకల్పం. ఇప్పటికే ఆయా మండలాలకు లక్ష్యాలను నిర్దేశించారు. పనుల్లో పురోగతి చూస్తే నిరాశాజనకంగా ఉంటోంది. నెలలు కరిగిపోతున్నా మొక్కలు నాటడంలో జాప్యం జరుగుతోంది. మొన్నటి దాకా వర్షాభావం ఉందని, అందువల్లే వేగం తగ్గిందని మన అధికారులు సెలవిస్తున్నారు. కరవు సీమలో నాలుగు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇకనైనా వేగం పెంచి పండ్ల మొక్కలు నాటించాలని నిరుపేదలు కోరుతున్నారు.

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : జిల్లాలో 2017- 18 సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల సాగు చేయాలని ముందుకొచ్చే ఔత్సాహిక రైతులను వెన్నుతట్టి ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా బద్వేలు, జమ్మలమడుగు, కమలాపురం, రైల్వేకోడూరు, లక్కిరెడ్డిపల్లె, ప్రొద్దుటూరు, పులివెందుల, రాజంపేట, రాయచోటి, మైదుకూరు సముదాయాలు (క్లస్టర్లు) పరిధిలో 50 మండలాలు ఉన్నాయి. ఈసారి 511 పంచాయతీల్లో చేపట్టాలని ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. 3,662 మంది రైతులకు 9,256 ఎకరాల్లో నాటించాలని అంచనాలు రూపొందించారు. 3,357 మంది రైతులకుగాను 8,487 ఎకరాలకు మంజూరు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభమై అయిదు నెలలవుతోంది. 3,013 మందికి సంబంధించి 7,628 ఎకరాల పొలంలో పండ్ల మొక్కలు నాటించాలని అనుమతి పత్రాలు జారీ చేశారు. అయిదు నెలల కాలంలో 826 మంది లబ్ధిదారులకు చెందిన 1,518.12 ఎకరాల్లోనే గుంతలు తవ్వారు. ఇందు కోసం రూ.109.58 లక్షలు వెచ్చించారు. 97 మందికి లబ్ధి చేకూరేలా 187.93 ఎకరాల్లోనే మొక్కలు నాటారు. ఇప్పటి దాకా ఉపాధిహామీ పథకంలో రూ.111 లక్షలు ఖర్చు చేశారు.

- జోరందుకోని పండ్ల తోటల సాగు
- 9,256 ఎకరాలకు అంచనాలు
- మంజూరు చేసింది 8,487 ఎకరాలకు
- 1,518.12 ఎకరాల్లో గుంతలు తవ్వారు
- మొక్కలు నాటింది మాత్రం 93 ఎకరాల్లోనే..

బదలాయించినా 'వెలుగు'లేవీ..

ఇదివరకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పర్యవేక్షణలో పండ్ల తోటల సాగు పనులు జరిగేవి. ఉపాధిహామీలో పనులు క్రమేణా పెరుగుతున్నాయి. గ్రామ స్థాయిలో పరిశీలన చేయడం సిబ్బందికి కష్టంగా ఉంటుంది. పైగా పనిభారం ఎక్కువగా ఉంది. దాంతో డ్వామా నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ (వెలుగు)కు పనులను రెండు నెలల క్రితం బదలాయించారు. ఒక విభాగం నుంచి మరో శాఖకు మార్పు చేయడంతో తొలుత పనుల నిర్వహణపై వెలుగు సిబ్బందికి సరైన అవగాహన లేదు. దీనికితోడు జిల్లాను వర్షాభావం వెంటాడింది. దుర్భిక్షంతో రైతులు కూడా ముందుకు రాలేదు. దీంతో ప్రగతి పడకేసింది.

ఎవరు అర్హులు : అయిదెకరాల్లోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు రాయితీ పొందేందుకు అర్హులు. ఉపాధిహామీ పనిపత్రం తప్పనిసరి. లేదంటే వెలుగు కార్యాలయంలోకి వెళ్లి తీసుకోవాలి. బోరు ఉండాలి. బిందు పరికరాలను కూడా మంజూరు చేస్తారు. ఒకవేళ బోరు లేకపోయినా పొలం సమీపంలో నీరుంటే మెట్ట ప్రాంతంలోనూ మొక్కలు నాటుకునే వెసులుబాటును కల్పించారు.

ఎన్నిమొక్కలు ఇస్తారంటే..

పండ్ల తోటలు సాగు చేసుకునే రైతులు రైల్వేకోడూరు, కడియం ప్రాంతం నుంచి మొక్కలు తెచ్చుకునే వెసులుబాటు కల్పించారు. ఎకరా విస్తీర్ణానికి మామిడి రకం 70, సన్న నిమ్మ 110, జామ 100, సపోటా 60, చింత 40, సీతాఫలం 250, నేరెడు 40, బత్తాయి రకం 100 మొక్కలకు రాయితీ ఇస్తారు.

రాయితీ మూడేళ్లు...

తొలి సంవత్సరంలో భూసార పరీక్షల కోసం నమూనా సేకరణకు రూ.194, సూచిక సామగ్రికి రూ.700, గుంత తవ్వకానికి పరిమాణాన్ని బట్టి రూ.35.59- 141.45, మొక్కల కొనుగోలుకు రకాన్నిబట్టి ఒక్కోదానికి రూ.22- 65, స్థానిక రవాణాకు మొక్కకు రూపాయి, బాహ్య రవాణాకు రూ.3 నుంచి రూ.7, మొక్క నాటేందుకు కూలి రూ7.23 నుంచి రూ.10.84, ఏడాదికి ఒకసారి పొలం దున్నకానికి రూ.వెయ్యి, ఎరువుల కోసం ఏటా మొక్కకు రూ.25, అంతర పంటల సాగుకి ఎకరాకు రూ.వెయ్యి, నీటి కోసం మొక్కకు రూ.4.15, నిర్వహణ రుసుం కింద నెలకు 12 పనిదినాలకు రూ.2,328 చెల్లిస్తారు. రెండో ఏడాదిలో సత్తువలకు మొక్కకు రూ.25, అంతర పైర్ల సాగుకి రూ.వెయ్యి, సేద్యం పనులకు రూ.వెయ్యి, నీరు అందించేందుకు చెట్టుకు రూ.4.15, నిర్వహణ నిమిత్తం నెలకు ఎనిమిది పని దినాలకుగాను రూ.1,552 మంజూరు చేయనున్నారు. మూడో ఏడాదిలోనూ ఇదే వర్తిస్తుంది.

జామ మొక్కలు

మందగమనంపై మౌనమేల

ఒంటిమిట్ట మండలంలో 69 మందికి సంబంధించిన 134.2 ఎకరాల్లో పండ్ల మొక్కలు సాగుచేసేందుకు అనుమతులు ఇచ్చారు. వీరిలో 33 మందికి చెందిన 55.1 ఎకరాల్లో గుంతలు తీశారు. పదిమంది అన్నదాతలకు చెందిన 19.94 ఎకరాల భూముల్లో మొక్కలు నాటించారు. పెన్నపేరూరులో 3.42, నర్వకాటిపల్లి 5.07, నడింపల్లి 9.41, గంగపేరూరులో 12.61 ఎకరాలకు అనుమతిచ్చారు. కానీ ఇక్కడ ప్రగతి పడకేసింది. నందలూరు మండలంలో 66.77 ఎకరాలు, సిద్దవటంలో 72.29, రాజంపేటలో 98.51 ఎకరాల్లో సాగు చేయించాలి. ఇక్కడంతా గుంతలకే పరిమితయ్యారు. మొక్కలు తెప్పించి ఎన్నడు నాటిస్తారో అధికారులకే తెలియాలి. ఇక్కడే కాదు సుమా జిల్లా వ్యాప్తంగా ఇదే దైన్యం. ఈ సీజన్‌లో తొలుత వర్షం కురవలేదు. దీంతో పనులు చేయలేకపోయినట్లు అధికారులు చెబుతున్నారు. గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 80 శాతం మండలాల్లో పుడమి పదునెక్కింది. గుంతలు తీసేందుకు నేల అనువుగా ఉంటుంది. వాతావరణం కూడా చల్లబడింది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు నాటిస్తే వెంటనే మొక్కలు బతికే అవకాశం ఉంది. రైతుల్లో చైతన్యం నింపి పనులను వేగిరం చేయాల్సిన తరుణమిదే.

ఇక వేగం పెంచుతాం...



జిల్లాలో ఈ సంవత్సరం పది వేల ఎకరాల్లో పండ్ల తోటలను సాగు చేయించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. మొన్నటిదాకా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కారణంతో మొక్కలు నాటడంతో కొంత వెనకబడ్డాం. ప్రస్తుతం మంచి వర్షాలు కురుస్తున్నాయి. పనుల్లో ఇక వేగం పెంచుతాం. వచ్చే నెల 15వ తేదీలోపు లక్ష్యాన్ని సాధించాలని ప్రణాళికను రూపొందించాం. క్లస్టర్ స్థాయిలో వెలుగు సిబ్బందితో తరచు సమీక్షలు నిర్వహిస్తున్నాం. వెనకబడ్డ చోట కారణాలేంటని గుర్తిస్తున్నాం. పనులు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశిస్తున్నాం. 20 రోజుల్లో లక్ష్యాన్ని పూర్తిచేయాలనే పట్టుదలతో ఉన్నాం.

- వై.రామచంద్రారెడ్డి, జిల్లా పథక సంచాలకుడు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, కడప.

139 పరుగుల రికార్డు భాగస్వామ్యం

చిత్తూరు-పశ్చిమగోదావరి మధ్య పోటీ ● అండర్-16 అంతర్‌జిల్లాల క్రికెట్ టోర్నీ


చిత్తూరు పశ్చిమగోదావరి జట్ల మధ్య ఆట


76 పరుగులతో రాణించిన స్వాతిక్


మొదటి వికెట్‌కు 139 పరుగుల అత్యధిక భాగస్వామ్యం సాధించిన స్వాతిక్ అచ్యుతానంద

కడప క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కడప జిల్లా స్థానిక వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో ఆదివారం నుంచి ప్రారంభమైన మ్యాచ్‌లో చిత్తూరు, పశ్చిమ గోదావరి జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు ఓపెనర్లిద్దరు మొదటి వికెట్‌కు 139 పరుగుల అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పారు. చిత్తూరు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 82 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 288 పరుగుల భారీ స్కోరు సాధించింది. చిత్తూరు జట్టు బ్యాటింగ్‌లో స్వాతిక్ 76 పరుగులు (11ఫోర్లు), అచ్యుతానంద 66 పరుగులు (10 ఫోర్లు, సిక్స్), గౌతమ్ 43 పరుగులు (7 ఫోర్లు), కరణ్ కన్నన్ 33 పరుగులు చేశారు. పశ్చిమగోదావరి జట్టు బౌలింగ్‌లో లిఖిత్‌రాజ్ 44 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, రూపేష్ 36 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, వినోద్ వర్మ 43 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశారు.

రాణించిన తూ.గో. బౌలర్లు : కేఎస్ఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో నెల్లూరు, తూర్పుగోదావరి జట్లు ఢీకొంటున్నాయి.. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు కేవలం 80.1 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌట్ అయింది. నెల్లూరు జట్టు బ్యాటింగ్‌లో తరుణ్ రాజ్ 32 పరుగులు (4 ఫోర్లు), జటిన్ భరద్వాజ 24 పరుగులు (4 ఫోర్లు)తో రాణించారు. తూర్పుగోదావరి జట్టు బౌలింగ్‌లో సూర్య చైతన్య 40 పరుగులు ఇచ్చి 4 వికెట్లు, అచ్యుతావర్మ 35 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 5.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి నాలుగు పరుగులు చేసింది. ఫర్హాత్ కదరి ఒక వికెట్ తీశాడు.

కుప్పకూలిన విశాఖ : కేవోఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో విశాఖపట్నం మరియు కృష్ణా జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు 45.3 ఓవర్లలో 88 పరుగులకు ఆలౌట్ అయింది. విశాఖపట్నం జట్టు బ్యాటింగ్‌లో ఇద్దరు మాత్రమే రెండంకల స్కోరు చేశారు. రాహుల్ కుమార్ 36 పరుగులు (5 ఫోర్లు), ధనరాజ్ 25 పరుగులు (4 ఫోర్లు) మాత్రమే చేశారు. మిగతా బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోరు చేయకపోవడం గమనార్హం. కృష్ణా జట్టు బౌలింగ్‌లో మనాస్ 22 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, చంటి 15 పరుగులు ఇచ్చి 2 వికెట్లు, సుభాని 11 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. కృష్ణా జట్టు బ్యాటింగ్‌లో అనంత్ 33 పరుగుల(6 ఫోర్లు)తో రాణిస్తే సుశాంత్ నాయుడు 16పరుగులు, సుభాని 13 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు.. విశాఖపట్నం జట్టు బౌలింగ్‌లో భార్గవ్, నిఖిలేశ్వర్, నాగవికాస్ తలా వికెట్ తీశారు.

ముస్లింల వెనకబాటుకు ప్రభుత్వాలే కారణం

ప్రొద్దుటూరు పురపాలక, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ముస్లింల వెనకబాటుతనానికి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని అంజుమన్ కమిటీ పట్టణ అధ్యక్షుడు వి.ఎస్.ముక్తియారు పేర్కొన్నారు. కడపలో జరిగిన జిల్లా ముస్లింల ఐక్యతా శంఖారావం సభకు ఆదివారం ప్రొద్దుటూరు నుంచి ముక్తియార్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు సాధించుకోవడానికి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా, ఆర్థిక, విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించేలా ముస్లింలను చైతన్యం చేయడమే ఐక్యతా శంఖారావం సభ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు, పట్టణ ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

తప్పిపోయిన చిన్నారి తండ్రికి అప్పగింత

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పెనగలూరు మండలం ఓబిలి గ్రామానికి చెందిన దొంకా వెంకటసుబ్బరాయుడు తన కుమార్తె యస్మితకు జ్వరంగా ఉండడంతో ఆదివారం రైల్వేకోడూరుకి తీసుకువచ్చారు. మార్కెట్ వీధిలో మంత్రించుకుందామని వెళ్లారు. పాపను అక్కడ వదిలి ఏదో దుకాణం వద్దకు వెళ్లడంతో చిన్నారి తప్పిపోయింది. రద్దీగా ఉండడంతో ఎటో వెళ్లిపోయింది. ఓ దుకాణంవద్ద నిలబడి ఏడుస్తుండడంతో స్థానికులు చిన్నారిని పోలీసులకు అప్పగించారు. కొంతసేపటి తరువాత తండ్రి ఆమెను వెతుకులాడుతూ చివరకు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చారు. దీంతో సమస్య సమసిపోయింది. చిన్నపిల్లల పట్ల నిర్లక్ష్యం తగదని హెచ్చరించి ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలం చిన్నారిని తండ్రికి అప్పగించారు.



తండ్రిచెంతకు చేరిన చిన్నారి యస్మిత

స్థానిక నాయకత్వం సరిలేదు



ఎంపీ ముందే గొడవ పడుతున్న వైకాపా కార్యకర్తలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మాకేదైనా సమస్యవస్తే పరిష్కరించేవారు లేరు. నాయకులకు ఫోన్‌చేస్తే అవునా.. అలాగా అంటూ ఫోన్ కట్‌చేస్తున్నారు. పార్టీని నమ్ముకున్నందుకు ఇదా ఇక్కడివారు చేసేది అంటూ ఎంపీ మిథున్‌రెడ్డికి ఓబులవారిపల్లె, పుల్లంపేటకు చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు మొరపెట్టుకున్నారు. నవరత్నాలు కార్యక్రమంకోసం ఆదివారం ఆయన ఇక్కడికి విచ్చేశారు. కార్యక్రమం అయిపోగానే ఆయనతో వ్యక్తిగతంగా మాట్లాడేందుకు పలువురు నాయకులు ప్రయత్నించారు. ఈనేపథ్యంలో పుల్లంపేటకు చెందిన కుమార్ అనే నాయకుడు బాబుల్‌రెడ్డిపై ఆక్రోశం ప్రదర్శించారు. కుమార్ తమ మండల సమస్యలను ఎంపీకి చెప్పుకునే నేపథ్యంలో బాబుల్‌రెడ్డి అడ్డుపడ్డారు. ఇక్కడ కాదు కార్యాలయానికి వెళ్లి చెప్పుకోమంటూ అనడంతో ఆయన ఆగ్రహించారు. నువ్వేంది నాకు చెప్పేది, నువ్వేమన్న పెద్ద అయ్యవా అంటూ విరుచుకుపడ్డారు. పార్టీని అడ్డంపెట్టుకుని కాంట్రాక్టుపనులు అమ్ముకుంటూ, చెడ్డపనులన్నీ చేస్తూ పైగా మాపైనే పెత్తనాలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఇంతకీ ఏం జరుగుతోందని ఆరాతీస్తే.. వైకాపా నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన కొల్లం బ్రహ్మానందరెడ్డి అనారోగ్య సమస్యలవల్ల తన బాధ్యతలనుంచి తప్పుకున్నారు. ఆయన స్థానంలో బాబుల్‌రెడ్డిని నియమించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఆయనపోతే ఈయన, ఈయనపోతే ఆయన బావమరిది ఇలా ఒకే కుటుంబానికి చెందినవారికి నియోజకవర్గ బాధ్యతలను అప్పగించడం సరికాదని కొంతమంది ఎంపీ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో వారిమధ్య వాదులాటలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. మాటలు మీరుతుండడంతో బాబుల్‌రెడ్డి ఏయ్.. అంటూ గద్దించారు - అంతే స్వరంతో కుమార్‌కూడా ఏయ్ ఏమనుకుంటున్నావ్.. అంటూ అరుచుకున్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వారికి సర్ది చెప్పి అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు.

చేతిపంపులు వేశారు.. మరమ్మతులు మరిచారు



బి.పి.రాచపల్లెలో బడి వద్ద వృథాగా చేతిపంపు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మండలంలో 22 పంచాయతీలు, 147 గ్రామాలు, 70 వేల మంది పైగా జనాభా ఉన్నారు. గతంలో భూగర్భజలం ఇంకిపోవడంతో చేతిపంపులకు నీళ్లు అందలేదు. ప్రస్తుతం పుష్కలంగా నీరున్నా అవి వినియోగంలో లేవని ప్రజలు వాపోతున్నారు. తుప్పుపట్టి ఉన్న చేతిపంపులకు మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తాయి. కొన్ని గ్రామాల్లో కొన్నేళ్ల నుంచి చేతిపంపులకు మరమ్మతులు కొరవడి నిరుపయోగం లేదు. మండలంలో 230 చేతి పంపులు ఉండగా దాదాపు 120 మరమ్మతులకు వచ్చాయని అధికారిక లెక్కలే చెబుతున్నాయి. పంచాయతీలకు నిధులు వచ్చినా చేతిపంపులు మాత్రం బాగవలేదు. చిన్నరంపాడు, ముక్కావారిపల్లె, ఓబులవారిపల్లె, వైకోట, బాలిరెడ్డిపల్లె, మరికొన్ని పంచాయతీలో చేతి పంపులకు నీళ్లు వచ్చే సదుపాయం ఉన్నా మరమ్మతులు చేయలేదు.



జీవీపురంలో వృథాగా ఉన్న చేతిపంపు

అక్కడ మరమ్మతులకు గురైన చేతిపంపులను బాగుచేస్తే సమస్య తీరుతుంది. చిన్నఓరంపాడు హరిజనవాడ, అరుంధతివాడ, బి.పి.రాచపల్లె, గాదెల హరిజనవాడ, జ్ఞానంపల్లె, చిన్నంపల్లె, జీవీపురం, బొంతవారిపల్లె, వైకోట హరిజనవాడ, అరుంధతివాడ, ఎక్కువ శాతం దళితుల గ్రామాల్లో చేతిపంపులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీఅధికారులు, ఎంపీడీవో చొరవ చూపి తగిన నిధులు వెచ్చించి చేతి పంపులు బాగు చేసి తాగునీటి సమస్య పరిష్కరిస్తే బాగుంటుందని గ్రామస్థులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

ప్రస్తుతం వర్షాలు బాగా పడడంతో చేతి పంపులకు నీళ్లు వస్తాయి. గతంలో ఐదేళ్ల వరకు వర్షాలు పడకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. చేతి పంపులకు నీరు అందక వృథాగానే ఉన్నాయి. మండలంలో చేతి పంపులకు సంబంధించిన మెకానిక్ లేరు. ప్రైవేట్ వ్యక్తిని ఏర్పాటు చేయించి కొన్ని పంపులకు మరమ్మతులు చేయించి ప్రజలకు తాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం.



-వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో, ఓబులవారిపల్లె

సంస్థాగత పటిష్టతే పార్టీ విజయానికి వ్యూహం



మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి



ఎంపీ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాయకులు ఇలా కేకును కత్తిరించి అభిమానులకు పంచిపెట్టారు.

నవరత్నాల పరిచయ కార్యక్రమంలో వైకాపా నేతలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో కేవలం ఐదు లక్షల ఓట్ల తేడాతో అధికారానికి దూరమయ్యాం. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అదే పొరపాటు జరగకూడదు. అందుకే పార్టీని సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో పటిష్టపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పార్టీ నాయకుడు బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస కల్యాణమండపంలో ఆదివారం 'అన్న వస్తున్నాడు - నవరత్నాలు తెస్తున్నాడు' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీతోపాటు వైకాపా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలు ప్రజాజీవితాన్ని మార్చేస్థాయి న్నారు. ప్రతిఒక్కరికి లబ్ధిచేకూరేవిధంగా ఈ పథకాలను రూపొందించినట్లు చెప్పారు. ముఖ్యంగా పోలింగ్‌బూత్‌స్థాయి కమిటీలను పగడ్బందీగా ఏర్పాటు చేస్తామన్నారు. జగన్ అధికారంలోకివస్తే ఈ కమిటీ సభ్యులకు అత్యధిక ప్రాధాన్యమిస్తారని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి రావడానికి ఎన్నికలముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక అబద్ధాలను చెప్పారని ఆరోపించారు. డ్వాక్రా రుణాలు, రైతురుణాలు, నిరుద్యోగభృతి ఇలా ఏఒక్కటి నెరవేర్చలేదన్నారు. జగన్ సీఎం అయితే రాష్ట్రంలోని 83లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ. 15వేలకోట్ల రుణాలను పూర్తిగా మాఫీ చేసే ప్రయత్నంలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత తెదేపా పాలనలో రాష్ట్రంలోని వనరులను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరికి మేలు జరిగేలా నవరత్నాల పథకాలు రూపొందించాయన్నారు. బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడంలో జగన్ ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నట్లు చెప్పారు. ఆ కమిటీలలోని ప్రతిఒక్కరితో ఆయన స్వయంగా ఫోన్‌లో మాట్లాడతారన్నారు. ప్రతి కార్యకర్త నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని తెలియజేశారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు కావడంతో అదే వేదికపై కేకును కత్తిరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండూరు విజయ్‌బాబు, జడ్పీటీసీ సభ్యురాలు మారెళ్ల రాజేశ్వరి, హేమనవర్మ, సీహెచ్. రమేష్, మండల నాగేంద్ర, రవూఫ్ పాల్గొన్నారు.

అంకమ్మనగర్‌లో గొడవ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అంకమ్మనగర్‌లో ఆదివారం సాయంత్రం వినాయక నిమజ్జనవేళ గొడవ చోటుచేసుకుంది. ఇక్కడ ఒకే కూడలివద్ద రెండు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. కొంతమంది యువకులు పూటుగా మద్యం సేవించి ఆ విగ్రహం వద్ద చిందులు వేయడం ప్రారంభించారు. దీంతో రెండువర్గాలమధ్య మాటామాటా చోటుచేసుకుని కొట్టుకునేవరకు దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న సబ్‌ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, భక్తవత్సలం తమ సిబ్బందితోకలిసి అక్కడికి చేరుకున్నారు. గొడవకు కారణమైన ఓ యువకుడు తన బంధువుల ఇంట్లో దాక్కున్నాడు. అయినా వదలకుండా అతడిని, మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : ఆనందో బ్రహ్మ **శ్రీ కృష్ణా :** అర్జున్ రెడ్డి, **లవ :** నేనేరాజు నేనే మంత్రి, **సిద్దేశ్వర** జయ జానకి నాయక. **ఎస్ఆర్ :** వివేకం

పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి మండల కోఆప్షన్ సభ్యుడు గులాంబాషా హిందువుల పండుగల సందర్భములలో అవసరమైన పూజా సామగ్రిని అందించడం చేస్తుంటారు. వినాయక చవితి పండుగ సందర్భంగా అవసరమైన అన్ని పూజా ద్రవ్యాలు, పండ్లు, పూలు, చెరకు గడలు హిందువులకు అందుబాటులో ఉంచడం ఇతని ప్రత్యేకత. దాదాపుగా కొన్నేళ్లుగా ఈ పనిని చేస్తూ అందరి మన్ననలను పొందారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ భావన ఎంత గొప్పదో దానికి ఇలాంటి సంఘటనలే నిదర్శనం.

భూఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



అక్రమ నివాసాలను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

మంగంపేట(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే : గోవిందంపల్లె రెవెన్యూ సర్వేనెంబర్ 480బీలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తుండగా ఆదివారం ఆర్ఐ బాషా, వీఆర్వో బాస్కర్ అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలంలో నివాసాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తించారు. అది మంగంపేట సమీపంలో ఉండడంతో ఎక్కువ విలువ ఉంటుంది. ఎకరా రూ.లక్షల్లో ఉంటుందని రెవెన్యూ అధికారుల అంచనా. భూఆక్రమణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

గుంతలు తీశారు.. వదిలేశారు



నీటి సరఫరా కోసం తీసిన గుంతలతో స్థానికులు ఇక్కట్లు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పుల్లంపేట గాంధీ వీధి ముఖద్వారం వద్ద నీటి సరఫరా కోసం గుంతలు తీసి నెల రోజులు కావస్తున్నా పూడ్చడం మరిచారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధికి ముందుగా తీసిన గుంతతో వాహనచోదకులు బాటసారులు ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. ద్విచక్రవాహనాలు తప్ప ఎలాంటి ఇతర వాహనాలు ఈ దారిన పోవడానికి అవకాశం లేదంటున్నారు. వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఊరేగింపు కోసం ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఎస్సీకాలనీ ఇప్పటికే గ్రామం నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. అదనంగా మరో మార్గం గుండా సరఫరా చేసేందుకేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది చొరవ చూపి మరమ్మతులు చేపట్టి గణనాథుల ఊరేగింపునకు ఆటంకం కలగకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఈవోపీఆర్డీ నాగార్జునరావును వివరణ కోరగా ఎస్సీకాలనీ నీటిని సరఫరా చేసేందుకు అక్కడ నూతనంగా వేస్తున్న బోరు నుంచి నీటిని తిరిగి పట్టణానికి రప్పించేందుకేనని వివరించారు.

ఆకట్టుకున్న కోలాటం



కోలాట ప్రదర్శనలు చేస్తున్న బాలికలు

పెనగలూరు, న్యూస్‌టుడే: పెనగలూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా నెల్లూరు జిల్లా శ్రీ సీతారామ కోలన్న గ్రూపు కోలాటం ప్రజలను ఆకట్టుకుంది. ఆదివారం ఉదయం కొత్తపల్లిలో జరిగిన కోలాట నాట్య ప్రదర్శనలు తిలకించేందుకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న బాలికలంతా నెల్లూరు జిల్లా బ్రాహ్మణకాక గ్రామం, జలదంకి మండలం ఎస్టీ కాలనీలో నివసించే 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు కావడం విశేషం. అలుపెరుగకుండా ఉత్తమ నృత్య ప్రదర్శన చేసిన నీల శివ పూజితను ప్రజలు అభినందించి నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. కోలాట గురువు తలపల శ్రీహరి, నిర్వాహకులు గోపవరం పెంచలయ్య, ఆకుల చిన్నా పాల్గొన్నారు.

గణనాథుని నిమజ్జనం

మంగంపేట(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే : గణనాథుని నిమజ్జనం వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెవెన్యూ, పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఆదివారం ఎస్సై ప్రదీప్‌నాయుడు, ఆర్ఐ బాషా, వీఆర్వో భాస్కర్ మంగంపేట వద్ద ఉన్న గోవిందమ్మ చెరువు వద్ద బందోబస్తు నిర్వహించారు.

రైల్వేకోడూరు

కమనీయం.. గణేష్ నిమజ్జనోత్సవం





వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు... ఎమ్మెల్యే, ఎంపీలను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు... ఘనంగా వినాయక నిమజ్జనం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. మండల వ్యాప్తంగా సుమారు 100కి పైగా విగ్రహాలను నెలకొల్పారు. వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి మూడోరోజు కావడంతో ఎక్కువ చోట్ల నిమజ్జనం ముగించారు. మరికొన్ని చోట్ల ఐదు, ఏడు, తొమ్మిది రోజులో నిమజ్జనాలు జరుగుతాయి. మండల కేంద్రం, శివశంకరాపురం, కటికంవారం పల్లె, మంగంపేట, కొర్లకుంట, ముక్కావారిపల్లె, చిన్నఓరంపాడు, పున్నాటివారిపల్లె, గోవిందం పల్లె, వైకోట, తదితర గ్రామాలలో గణనాథుని వద్ద ఉంచిన లడ్డు వేలం రూ.10వేల నుంచి రూ.50 వేల వరకు విక్రయించారు. కొన్నిగ్రామాలలో గణనాథుడుని నిమజ్జనం, అన్నదానాలు జరిగాయి. అనంతరం మంగంపేట వద్ద ఉన్న గోవిందమ్మచెరువు, జిల్లేడుమడక చెరువులలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు నిమజ్జన స్థలాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

పుల్లంపేట: మండల పరిధిలోని దాదాపు 60 గణనాథులను ఆదివారం నిర్వాహకులు నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రమైన పుల్లంపేట, పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణనాథులను చక్కగా అలంకరించి పుల్లంపేట పురవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చెన్నకేశవ బందోబస్తు ఏర్పాటు చేశారు. నూకలవారివీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ఊరేగింపులో చిన్నారులే వాయిద్యాలు వాయించడం, నృత్యం చేయడం అందరిని ఆకట్టుకొంది.

పెనగలూరు: మండల పరిధిలోని పలు గ్రామాలలోని వినాయకుని విగ్రహాల నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా గ్రామ పుర వీధులలో వినాయకుని ఊరేగింపు కార్యక్రమంలో యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాలలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించి నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. పెనగలూరు దళితవాడలో యంతోటి చిట్టిబాబు వినాయకుని లడ్డు ప్రసాదాన్ని రూ.6,100కు దక్కించుకున్నారు. ఒకరికొకరు కుంకుమ పుసుకుంటూ రంగునీళ్ల చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో నిర్వహించారు. పెనగలూరు దళితవాడ, కొడిచెన్నయ్యగారిపల్లి, పద్మాయగారిపల్లి,




గణేష్ ఉత్సవాల్లో చిన్నారుల సంబరాలు... కాపువీధిలో కొలువుదీరిన గౌరీపుత్రుడు

కంబాలకుంట, ఈటమార్పురం పలు గ్రామాల ప్రజలు ఊరేగింపుగా విగ్రహాలు తీసుకువెళ్లి ఎన్ఆర్‌పురం గుంజనేరు వద్ద నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్ఆర్‌పురం గుంజనేరు వద్ద ఎస్సై ఈఎల్ నరసయ్య, సిబ్బంది, ఆవుల నారాయణ, డాక్టర్ శ్రీహరి బృందం, వీఆర్వో రవి, విద్యుత్తు శాఖ అధికారి వేణుగోపాల్, గ్రామ సేవకులు నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

రైల్వేకోడూరు: మూడురోజులపాటు భూలోక ఆతిథ్యం స్వీకరించిన గణనాథుడు ఆదివారం కైలాసానికి పయనమయ్యారు. వినాయకచవితి ఉత్సవాలను జరుపుకున్న ప్రజలు మూడోరోజు నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల కోసం రైల్వేకోడూరుకు వచ్చిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును ఆర్యవైశ్యులు ఆహ్వానించారు. పాతబజారువీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం మాజీ అధ్యక్షుడు మేడా వెంకటసుబ్బయ్య నాయకులను సత్కరించారు. వీధుల్లో ఏర్పాటు చేసిన ప్రతిమలవద్ద అన్నదానాలు నిర్వహించారు. భారీ విగ్రహాలను వాహనాలపైకి ఎక్కించి పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు గంగాసుతునికి నిరాజనాలు సమర్పించారు. రంగులు చల్లుకోవడం, ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాలతో సందడి నెలకొంది. వినాయక ప్రతిమలను గుంజనేటిలో లోతైన ప్రాంతాలకు తరలించి అక్కడ నిమజ్జనం చేశారు. సీఐ సాయినాథ్ ఆధ్వర్యంలో సబ్‌ఇన్స్‌పెక్టరు వెంకటేశ్వర్లు, భక్తవత్సలం పర్యవేక్షించారు.

చిట్వేలి: వినాయక చవితి మూడవ రోజైన ఆదివారం నాడు చిట్వేలి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి గణనాధులను ట్రాక్టర్లపై మేళ తాళాలతో ఊరేగిస్తూ, వసంతాలను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ మండల పరిధిలోని యల్లమరాజుచెరువులో నిమజ్జనానికి తీసుకెళ్లారు. సింగనమలవీధిలో పోలీ రవీంద్ర, బండారు గుండయ్యల ఆధ్వర్యంలో, వైఎస్సార్ విగ్రహం , బ్రాహ్మణవీధి, కుమ్మరవీధి, అమ్మవారిశాల, ఎస్‌బీఐ ప్రాంతాలలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమాలలో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా ఎస్సై డాక్టర్ నాయక్, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

అనంతంపల్లి(పెనగలూరు),న్యూస్‌టుడే: మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా లడ్డు ప్రసాదం వేలం పాటలో రూ.76 వేలు పలికింది. ఆదివారం అనంతంపల్లిలో వినాయక చవితి వేడుకల్లో స్వామి ప్రసాదాన్ని దక్కించుకోవడానికి పలువురు ఉత్సాహంగా పోటీ పడ్డారు. ఈ పోటీలో గ్రామానికి చెందిన కస్తూరి మల్లికార్జున నాయుడు రూ.76 వేలకు దక్కించుకున్నారు. సర్పంచి శంకరయ్యనాయుడు చేతుల మీదుగా లడ్డు ప్రసాదాన్ని అందించారు. లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.






నిమజ్జనానికి తీసుకెళుతున్న ప్రజలు... ఉట్టికొట్టుటలో నిమగ్నమైన యువత... ఊరేగుతున్న వినాయకుడు... లడ్డు ప్రసాదం దక్కించుకున్న కస్తూరి మల్లికార్జున నాయుడు

రోడ్లపై నీరు ప్రయాణం ఎలా?

చక్రంపేట(పెనగలూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చక్రంపేట ఉన్నత పాఠశాల ప్రాంతంలో ఉన్న ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డు పెద్దఎత్తున వర్షపు నీరు నిలిచాయి. ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యం రోడ్డు పనులు చేయడంతో నీరు ఎటూ వెళ్లడానికి వీలు లేకుండా ఉన్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పది రోజులుగా విద్యార్థులు, ప్రజలు, వాహనదారులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి రోడ్డు వేసిన అధికారులు రోడ్లపై నీళ్ల తొట్లు కట్టారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై నీళ్లు నిలబడకుండా రోడ్డు వేయాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రజలు, విద్యార్థులకు ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో తప్పనిసరిగా ఈ బురద నీటిలోనే వెళ్తున్నారు. రోడ్డుకు పక్కనే విద్యుత్తు నియంత్రిక ఉండటంతో ప్రజలను భయాందోళనకు గురిచేస్తోందదని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ప్రజలు తిరగకుండా ఓ వ్యక్తి ట్రాక్టర్ అడ్డుపెట్టారని ప్రజలు చెబుతున్నారు. అధికారులు వెంటనే రోడ్డుపై నీరు నిలబడకుండా మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపునీటిలో వాహనాల రాకపోకలు

నాసిరకం కట్టతో నగుబాట్లు

వర్షం కురిస్తే పగుళ్లే ❖ ఆందోళనలో ప్రయాణికులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట, శ్రీరాములపేట నడుమ ప్రవహిస్తే పుల్లంగేరుపై నాబార్డు నిధులు రూ.3.4 కోట్లతో వంతెనను ఏర్పాటు చేశారు. అయితే ఈ వంతెనను అనుసంధానం చేస్తూ మట్టికట్టపై తారురోడ్డును ఏర్పాటు చేశారు. ఎత్తు ఎక్కువగా ఉండటంతో వర్షం కురిసినప్పుడల్లా రోడ్డుకు ఇరువైపులా రోడ్డు పగుళ్లు ఏర్పడి మట్టి కొట్టుకొని పోతోంది. తారురోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన మట్టిబాట కుంగిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. అంచున వెళ్తే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇలాగే వస్తే మట్టితో కప్పి మసిపూసి మారేడు కాయ చేశారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో మట్టికొట్టుకొని పోయి ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కింద వేసిన ఏటి రాయి దర్శనమిస్తుందంటున్నారు. నాసిరకం పనులు చేపట్టడంతోనే ఇలా జరిగి ఉంటుందని అంటున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. ఈ విషయంపై రోడ్లు, భవనాల శాఖ డీఈ ప్రభాకర్‌నాయుడిని వివరణ కోరగా రెండు మీటర్లు ఎత్తు కన్నా మట్టి కట్ట పెరిగితే ఇలా పగుళ్లు వస్తాయన్నారు. ఈ సమస్యను నివారించడానికే 20 మీటర్ల దూరం సిమెంటు గోడ మంజూరైందని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నామని చెప్పారు.




పగుళ్లు తేలిన రోడ్డు... కొట్టుకొని పోయిన వంతెన అనుసంధానం రోడ్డు

భారతీయ ఆత్మ హిందీభాష

కడప విద్య, న్యూస్‌టుడే : హిందీ జాతీయ భాష మాత్రమే కాకుండా భారతీయుల ఆత్మగా వెలుగొందుతోందని దక్షిణ భారతదేశ హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని డీసీఈబీ హాలులో జిల్లా హిందీ ప్రచారక్ మండలి అధ్యక్షుడు ఖాజాహుసేన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. హిందీ భాష ప్రచారంలో ఆంధ్ర రాష్ట్రంలోనే కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పార్థసారథి మాట్లాడుతూ.. హిందీ హృదయాలను కలిపే భాష అనీ ఈ భాష ప్రచారానికి జిల్లాలోని ప్రచారకుల కృషి ప్రశంసనీయమన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన శతమానోత్సవ కార్యదర్శి పాండు రంగారావు మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్ర కలిగిన హిందీ ప్రచార సభ సాధించిన విజయంలో జిల్లా వారి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హిందీ ప్రచారసభ ఆంధ్ర, తెలంగాణ అధ్యక్షుడు ఓబయ్య, హిందీ ప్రచారక్ మండలి నాయకులు కేఎస్ ఫర్హతుల్లా, మధుసూదన్, నరసింహమూర్తి, ఖాసిం, అబ్దుల్‌రహమాన్, జమీలాబేగం, బాలబ్రహ్మం, షేక్‌అల్తాఫ్, దిలీప్‌కుమార్, పుల్లయ్య, మహమ్మద్‌ఇస్మాయిల్, హరినాథరెడ్డి, మహమ్మద్‌రఫి తదితరులు పాల్గొన్నారు.




జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు..మాట్లాడుతున్న దక్షిణ భారతదేశ హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు

వైకాపా పతనం ఖాయం

☆ గెలుపంతా తెదేపా వైపే ☆ మంత్రి ఆదినారాయణరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

అరవిందనగర్, (న్యూస్‌టుడే,కడప): నంద్యాల ఎన్నికల ఫలితాల అనంతరం వైకాపా మూసేసుకోవాల్సిందేనని, విజయం అంతా ఇక నుంచి తెలుగుదేశం పార్టీ వైపే ఉందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. కడపలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. సాక్షి పేపరు నాది కాదంటాడు.. భారతీ సిమెంటు నాది కాదంటాడు.. లోటస్‌పాండు, బెంగళూరులోని ఇళ్లునాది కాదంటున్న ఆయనకు మూడు లక్షల కోట్లు ఉండటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇక నుంచి సినిమా స్టోరీ కాదని రియల్ స్టోరీ చూపిస్తామన్నారు. నంద్యాలలో తాము అనుకున్న మెజారిటీ వస్తుందని స్పష్టం దీని తర్వాత అంతా క్లోజప్పేనన్నారు. కాకినాడలో జరిగే ఎన్నికల్లో కూడా ఉన్న 48 డివిజన్‌లలో 75 శాతం డివిజన్లలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని అనంతరం చిత్తూరు కార్పొరేషన్, రాజంపేట మున్సిపల్ ఎన్నికలు కూడా త్వరలోనే రానున్నాయని అక్కడ కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాను ఏవిధంగా అభివృద్ధి చేయాలి.. ఇందుకోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అనే అంశంపై సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయించామని అంతేగాకుండా రుణమాఫీ, డ్వాక్రా, నీటి సమస్య, రోడ్లు, ఎస్డీఎఫ్ తదితర అంశాలపై చర్చించినట్లు వివరించారు. కాగా ప్రతి దానికి అడ్డుపుల్ల వేసే ప్రతిపక్షం ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆది ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీది ఆరోహణమని వారిది అవరోహణం అని మంత్రి ఎద్దేవా చేశారు. నంద్యాల ఎన్నికల తర్వాత రాష్ట్రంలో సంచనాలకు వేదికగా మారుతుందని స్పష్టం చేశారు.

ప్రత్యామ్నాయ పంటల కోసం రూ.105 కోట్లు



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి, ఎంపీ రమేష్, జిల్లా అధ్యక్షుడు వాసు తదితరులు

అరవిందనగర్, (న్యూస్‌టుడే, కడప): రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల కోసం రూ.105 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. వాస్తవానికి గతేడాది కంటే ఈ దఫా మంచి వర్షాలు కురిశాయని, మరో రెండు రోజుల్లో కూడా మంచి వానలు కురుస్తాయన్నారు. కడపలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. వేరశనగకు ప్రత్యామ్నాయంగా విత్తనాలు, సూక్ష్మపోషక పదార్థాలు వందశాతం సరఫరా చేశామని, ఐదెకరాల వరకు సీలింగ్ ఇచ్చి మైక్రోన్యూట్రిషన్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపు చూపుతో చెక్‌డ్యాంలు నిర్మించారని దాని విలువ నేడు తెలిసివస్తోందన్నారు. నీరు ప్రగతి పనులతో జిల్లాలో 1.28 లక్షల హెక్టార్లకు గాను ప్రస్తుతం 77.720 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. మరో 40 శాతం సాగు కావాల్సి ఉందన్నారు. సీమలో భూగర్భ జలాలు పెరిగాయనడానికి ఇప్పుడు నిల్వ ఉన్న నీరే నిదర్శనమన్నారు. రైతులకు మూడో విడతగా రూ.3620 కోట్లు త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతిని సన్మానిస్తుంటే వైకాపా నాయకులు ఒక్కరూ కూడా హాజరుకాలేదని వీరంతా అభివృద్ధికి అడ్డుగా మారుతున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ సెప్టెంబర్ 10వ తేదీ నుంచి గడప గడపకూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో మూడేళ్లలో తాము చేసిన అభివృద్ధిని వివరించనున్నామన్నారు. అంతేగాకుండా నంద్యాలలో తాము చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేయాలని కోరినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని, దేశంలో ఎవరూ కూడా వినియోగించని విధంగా 11 శాతం నిధులను ఉపయోగించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, పుత్తా నర్సింహారెడ్డి, మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, చెంగల్రాయుడు, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

అరవిందనగర్, (న్యూస్‌టుడే,కడప): బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వందాడి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు గుంటూరులో ఆదివారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా వెంకటేశ్వర్లు నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శంకరావు, బాలకృష్ణయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలోని బీసీల సమస్యలపై అందరి సాయంతో పరిష్కరించేందుకు ముందుకెళ్తామన్నారు. తనను అధ్యక్షుడిగా నియమించినందుకు కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగమూర్తి, చేలోరవి, డాక్టర్ శ్రీనివాసులు, పీవీరమణ, సుబ్బన్న, నారాయణమ్మ తదితరులు ఆయన్ను అభినందించారు.



జిల్లా అధ్యక్షుడిగా కృష్ణయ్య నుంచి నియామక పత్రం అందుకుంటున్న వెంకటేశ్వర్లు

రేపటి నుంచి ఆరోగ్యమాత నవదిన జప ప్రార్థనలు

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: కడప ఆరోగ్యమాత చర్చిలో 29 నుంచి నవదిన జపపూజా ప్రార్థనలు ఉంటాయని చర్చి డైరెక్టర్ ఫాదర్ కన్నా జయన్న తెలిపారు. పతాకాన్ని విజయవాడ బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు పతాకావిష్కరణతో ప్రారంభిస్తారన్నారు. ప్రార్థనల దినాల్లో దివ్యబలి పూజ, సందేశం సాయంత్రం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ గోడపత్రాలను కడప మేత్రాసన వికర్ జనరల్ విచారణ గురువులు లూర్దు మరియన్న, చాన్సలర్ ఫాదర్ సగినాల ప్రకాష్ తదితరులతో కలిసి నిర్వాహకులు ఆవిష్కరించారు.

శిల్పారామంలో నృత్య సంబరాలు




రారండోయ్ అంటూనృత్యం చేస్తున్న కళాకారులు.. సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా అంటున్న చిన్నారులు

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: కడప శిల్పారామంలో వారం వారం సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాయిరాం ఉన్నత పాఠశాల విద్యార్థులు సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా, రారండయ్ అంటూ చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమాన్ని శిల్పారామం ఏవో ఖాదర్ బాషా పర్యవేక్షించారు.

కుందూనదికి పెరిగిన వరద



పాత వంతెన వద్ద ప్రవహిస్తున్న కుందూనది

వెల్లాల (రాజుపాళెం), న్యూస్‌టుడే : రాజోలి ఆనకట్ట వద్ద కుందూనదిలో ఆదివారం వరద ఉద్ధృతి పెరగింది. శనివారం సాయంత్రం 2745 క్యూసెక్కుల ప్రవాహం ఉండేది. ఎగువన కర్నూలు జిల్లాలో వర్షాలు పడటంతో ఆదివారం ఉదయానికి నది ప్రవాహం 3 వేల క్యూసెక్కులకు చేరింది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నీటి చేరిక భారీగా పెరగడంతో 6373 క్యూసెక్కులతో ఉద్ధృతంగా పారింది. ఆదివారం సాయంత్రం వరకు కూడా ప్రవాహం తగ్గలేదని అధికారులు తెలిపారు. ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద 8120 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, కేసీకాల్వకు 177 క్యూసెక్కులు విడుదల చేసినట్లు డీఈ తెలిపారు.

నిధుల మునక దారి కనపడక

(మొదటి పేజీ తరువాయి) ఇతర సిబ్బందిని వెంటబెట్టుకొచ్చారు. ఆయన సెల ఏరులా మారిని రహదారిని పరిశీలిస్తున్న సమయంలో నగర పాలక కమిషనర్ అదుపు తప్పి నడుముల్లోతు నీటిలో పడ్డారు. స్వయంగా మంత్రి కమిషనర్ చేయిపట్టుకుని నీటి నుంచి ఆయన్ను పైకి లాగారు. ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగకూడదని మంత్రి గంటా అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో నీరు నిలబడకుండా చేపట్టాల్సిన పనులకు కావాల్సిన నిధులను మంజూరు చేస్తామని హామీ కూడా ఇచ్చారు. ఈ అనుభవంతో అధికారులు ఆలోచించి.. ఆలోచించి 14వ ఆర్థిక సంఘం నిధులతో కల్వర్టు నిర్మాణం చేపట్టారు. కల్వర్టు నిర్మాణం పూర్తయింది. ఇక ఆర్టీసీ బస్టాండు మార్గంలో నీరు నిలబడదని అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. అంతలోనే వర్షాకాలం వచ్చింది. 2016 వర్షాకాలంతో పోల్చితే 2017 వర్షాకాలంలో ఈ మార్గం మరింత పెద్ద సెలయేరైంది. కల్వర్టు కట్టకముందే నయం అని నగరవాసులు చర్చించుకుంటున్నారు. ఇదొక్కటే కాదు నగరంలోని పలు కీలక రహదారుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయలు ఖర్చు చేసినా వాననీరు ఊరు దాటకపోవటానికి కారణాలేమిటి అన్న అంశంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది'

కడప సంక్షేమం, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్టాండు - కోటిరెడ్డి కూడలి మధ్య ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయం ఎదురుగా దాదాపుగా రూ.20 లక్షల వ్యయంతో భారీ కల్వర్టు నిర్మించారు. ఈ కల్వర్టు నిర్మిస్తే ఇక్కడ వరద నీటి సమస్యకు పరిష్కారం అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ మార్గంలోని వరద నీటిని కొత్తగా కట్టిన కల్వర్టు మీదుగా సియోన్‌పురం, మృత్యుంజయకుంట ప్రాంతాలకు మళ్లించాలన్నది అధికారుల ఉద్దేశం. కల్వర్టు నిర్మాణం చేపట్టటం వల్ల అధికారుల ఉద్దేశం నెరవేరదని ఈనాడు ఆనాడే హెచ్చరించింది. సాధారణంగా ఆర్టీసీ బస్టాండు మార్గంలోని వరద నీరు వై కూడలి వైపునకు ప్రవహిస్తుంది. వై కూడలి నుంచి బైపాస్ రోడ్డు పక్కన కట్టిన వరద నీటి కాల్వ మీదుగా రాజంపేట రోడ్డును దాటి కేసీ కాలువలో కలుస్తుంది. సహజసిద్ధమైన ఈ ప్రవాహ మార్గానికి ఆక్రమణల రూపంలో గల అడ్డంకులను తొలగిస్తే సగం సమస్య పరిష్కారం అవుతుంది. ఈ మార్గంలో గల కాల్వల్లో పూడికతీత చేపట్టటం, అవసరమైన ప్రాంతాల్లో కాల్వను విస్తరించటం వంటి పనులు చేయిస్తే వరద నీరు రోడ్లపై నిలిచే అవకాశం ఉండదు. కానీ అధికారులు ఈ దిశగా ప్రయత్నాలు చేయలేదు. నీటి ప్రవాహ మార్గానికి అడ్డంగా కల్వర్టు నిర్మించారు. కల్వర్టు నిర్మాణం ద్వారా సమస్యను పరిష్కరించాలని చిత్తశుద్ధితో పనిచేస్తే కల్వర్టు నిర్మాణం కంటే ముందు కాల్వలపై దృష్టి పెట్టే వారు. కల్వర్టులోకి నీటిని తీసుకు వచ్చే కాల్వలను అభివృద్ధి చేయలేదు. దీంతో రోడ్లపై గల నీరు కల్వర్టులోకి కొంత మేర మాత్రమే ప్రవహించింది. కల్వర్టును దాటిన తర్వాత వరదనీటిని ముందుకు తీసుకు పోవటానికి ఎలాంటి కాల్వలు లేవు. దీనితో కల్వర్టులోకి వెళ్లిన కొద్ది పాటి నీరు కూడా వెనక్కుమళ్లుతోంది. దీని వల్ల ఆర్టీసీ బస్టాండు మార్గం గత ఏడాది కన్నా ఎక్కువ స్థాయిలో ముంపునకు గురవుతోంది. మద్రాస్ రోడ్డులో కో-ఆపరేటివ్ కాలనీ ప్రవేశ మార్గంలో ఓ భారీ కల్వర్టు నిర్మించారు. కల్వర్టు నిర్మాణం పూర్తయిన తర్వాత మద్రాస్ రోడ్డులో విద్యుత్తు కార్యాలయం ఎదురుగా గల మార్గం గత ఏడాదికన్నా ఎక్కువ స్థాయిలో మంపునకు గురవతోంది. భారతీ బార్ వీధి ఎదురుగా గల మార్గంలో కల్వర్టు కట్టారు. అక్కడా ప్రయోజనం చేకూరలేదు. కృష్ణా చిత్ర మందిరం కూడలిలో లక్షల రూపాయల వ్యయంతో కాల్వల్లో పూడిక తీశారు. కానీ ఆ రోడ్డు వర్షం వచ్చినపుడు చెరువులా మారుతోంది. పొట్టి శ్రీరాములు కూడలిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పొట్టి శ్రీరాములు కూడలి - వన్‌టౌన్ కూడలి మధ్య వర్షం కురిసినపుడు రాకపోకలు నిలిచిపోతున్నాయి. అన్ని రకాల మార్కెట్లు ఈ ప్రాంతంలో విస్తరించి ఉండటంతో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. వర్షాలు కురిసినపుడు రాకపోకలు నిలిచిపోవటం వల్ల వారు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వస్తే ఐదేళ్ల క్రితం నగరంలోని మురికి వాడల గురించి మాట్లాడుకునేవారు. ఇప్పుడు నగరంలోని అత్యంత ప్రధాన రహదారుల గురించి మాట్లాడుకోవాల్సి వస్తోంది. ఈ సమస్యలపై నగరపాలక కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని వివరణ కోరగా ఆర్టీసీ బస్టాండు మార్గం నుంచి వరద నీటిని మినీ బైపాస్ రోడ్డులోకి మళ్లించటానికి రూ.35 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నాం. ఇతర ప్రాంతాల్లో కల్వర్టులకు అనుసంధానంగా ఉన్న కాల్వలను అభివృద్ధి చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. వచ్చే ఏడాది వర్షాకాలానికి రహదారుల ముంపు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కారం చేస్తామని చెప్పారు.

వివాహిత ఆత్మహత్య



మృతురాలు పల్లవి

సదుం, న్యూస్‌టుడే : భర్త వేధింపులు తాళలేక ఒక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం చిత్తూరు జిల్లా సదుం మండలంలోని గొంగివారిపల్లె పంచాయతీ దొడ్డివారిపల్లెలో వెలుగు చూసింది. ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లా సంబేపల్లి మండలం శెట్టిపల్లెకు చెందిన దామోదర్‌రెడ్డి, చంద్రకళ దంపతుల కుమారై పల్లవి(28)కి సదుం మండలం గొంగివారిపల్లె పంచాయతీ దొడ్డివారిపల్లెలోని రవీంద్రనాథరెడ్డి, సంపూర్ణమ్మ దంపతుల కుమారుడు హరికిషోర్ కుమార్‌రెడ్డితో 2014లో వివాహమైంది. హరికిషోర్‌కుమార్‌రెడ్డి పూతలపట్టులోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో అధ్యాపకుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. దొడ్డివారిపల్లెలోనే నివాసం ఉంటూ రోజూ విధులకు వెళ్లి వస్తున్నారు. వీరి కాపురం కొన్నాళ్లపాటు సజావుగా సాగింది. భర్త గత కొంతకాలంగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, వేధింపులు తాళలేక పల్లవి శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషగుళికలు మింగిందని ఎస్సై చెప్పారు. స్థానికులకు ఈ విషయం తెలిసి ప్రైవేటు వాహనంలో సదుం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలోనే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలి తల్లి చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు. కాగా తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని భర్తే హత్యచేసి ఉంటారని మృతురాలి తల్లి చంద్రకళ, కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. తహసీల్దారు హనుమాన్‌నాయక్ ఆధ్వర్యంలో శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఇంటి మూస మీదపడి బేల్దారి మృతి



మృతిచెందిన చిన్న నరసింహులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వలసపల్లె గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు ఇంటి మూస మీదపడి బేల్దారి పోట్లదుర్తి నరసింహులు(40)మృతి చెందినట్లు ఎస్సై-2 బ్రహ్మం తెలిపారు. గ్రామానికి చెందిన శివారెడ్డి ఇంటి నిర్మాణం నిమిత్తం పైకప్పు మూస పనులను కూలీలతో కలిసి చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. గాయపడిన నరసింహులును చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఆయన చెప్పారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై-2 తెలిపారు.

విద్యుదాఘాతంతో చిన్నారి మృతి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కర్చుగుంటపల్లె గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి చిన్నారి చందు(4) మృతి చెందింది. ఇంటి పరిసరాల్లో ఆడుకుంటుండగా ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే చిన్నారిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు తెలిపారు.

108.. వసూల్‌రాజు

న్యూస్‌టుడే, ఈనాడు నిఘా విభాగం: జిల్లాలో 108 వాహన సేవలకు సంబంధించి రెండు డివిజన్లున్నాయి. ఇందులో ఒక్కో డివిజన్లో 14 వాహనాలున్నాయి. ఇలా మొత్తం 28 వాహనాలు సేవలందిస్తున్నాయి. పర్యవేక్షణ బాధ్యతలను ఇద్దరు అధికారులు చూస్తున్నారు. కీలకమైన ఈ వ్యవస్థలో కడప డివిజన్ పరిధికి సంబంధించి ఓ ఉద్యోగి ఇష్టానుసారం వ్యవహరిస్తూ అవసరార్థుల నుంచి అక్రమ వసూళ్లకు తెరలేపారు. ఆయన ఆడిందే ఆటగా నడుస్తుండటం ఇబ్బందిగా మారింది. అతితెలివి, చాకచక్యం కలగలిసిన సదరు ఉద్యోగి అధికారులను ప్రసన్నం చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారుల అండను అడ్డు పెట్టుకుని అన్నింటా గుత్తాధిపత్యం చూపుతున్నారు. ఉచిత సేవలందించే ఈ వాహన వ్యవస్థలో అడ్డదారిలో వసూళ్లకు తెగబడటం విమర్శలకు తావిస్తోంది. బాధితులను వాహనంలో తీసుకెళ్లడం పూర్తయిన తరవాత వసూళ్లకు పాల్పడుతున్నారు. నేరుగా చేతితో సొమ్ము తీసుకోవడానికి ఇష్టపడని 'ఆయన'.. పేషంట్ కేర్ షీట్ (పీసీఆర్) సాక్షిగా దండుకుంటున్నారు. ఆయన నిర్దేశించిన మొత్తాన్ని సదరు పుస్తకంలో పెట్టాల్సి ఉంటుంది. వాహనం అక్కడి నుంచి కదిలిన తరువాత ఆ సొమ్ము కాస్తా సదరు ఉద్యోగి జేబులోకి చేరుతోంది. షిఫ్ట్ పరంగానూ ఇదే రీతిన వసూళ్లకు పాల్పడుతున్నారు. (ఉదాహరణకు ఒక 108 వాహనం నిర్దేశిత ప్రాంతంలోనే సేవలందించాలి. ఒకవేళ జిల్లా ఆస్పత్రికి రోగి లేదా బాధితులను తరలించాలంటే ఆయా పరిధిలోని వాహనం మరో వాహనానికి రోగులను మార్చివేసి తరలిస్తారు.) దీంతో రోగుల బంధువుల ఆవేదన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై బాధితులు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

అన్నింటా అంతే!: వాహనంలో ప్రయాణించే రోగుల నుంచి వసూళ్లు మాత్రమే కాదండోయ్. ఏకంగా ప్రైవేటు ఆసుపత్రులతోనూ 'ఆయన' సన్నిహిత సంబంధాలను నెరపుతున్నారు. ఆయా ఆసుపత్రుల్లోని కీలక బాధ్యతలు చూసే సిబ్బందితో అంటకాగుతూ వారిచ్చే తాయిలాలకు ఆశపడి రోగులను అక్కడికి తరలించటం పరిపాటి అయింది. రోగులు, బాధితులను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా రోగులను మానసికంగా భయపెట్టి పబ్బం గడుపుకుంటున్న తీరు విమర్శలకు తావిస్తోంది. అనేక ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులతో అంటకాగుతున్న ఈయన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. 'స్థానిక' నేపథ్యం కలిగిన ఈ ఉద్యోగి. జిల్లాలో అన్ని ప్రాంతాల్లోనూ 108 వాహన సేవల్లో పాతుకుపోయారని స్పష్టమవుతోంది. నాలుగేళ్ల క్రితం చోటుచేసుకున్న ఘటనలోనూ ఆయన పాత్ర ఇప్పటికీ చర్చనీయాంశమే. ఓ రోడ్డుప్రమాదం జరగ్గా.. ఆ ఘటనలో బాధితులను ఆసుపత్రికి తరలించే క్రమంలో కొంత నగదు, ఆభరణాలు మాయమయ్యాయి. బాధితులు పోలీసుశాఖకు చెందిన వారు అవడంతో ఘటన తరవాత నాలుగు నెలలకు స్పందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడు సదరు వ్యక్తి పాత్రపైనా అనుమానించి కేసు నమోదు చేయించారు. అప్పట్లో ఈ వ్యవహారం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది. పైస్థాయి పైరవీలతో ఆ కేసును నీరుగార్చేయగా.. ప్రస్తుతం ఆ కేసు కడపలోని ఓ పోలీసుస్టేషన్‌కే పరిమితమైంది. అనంతరం ఆయన మరో జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ కొద్ది రోజులు పనిచేసి తిరిగి ఇదే జిల్లాకే వచ్చేశారు. జిల్లాలోనూ వివిధ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రస్తుతం 'లూప్‌లైన్'లో ఉన్న ఒకచోట విధులు నిర్వర్తిస్తున్నారు. అక్కడ పెద్దగా పని ఒత్తిడి లేకపోవడంతో ఆయన ఆడిందే ఆటగా మారింది. వరుసగా నాలుగు రోజులు పనిచేసి అనంతరం నాలుగురోజులు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన చెప్పినట్లే 'నిబంధనలు' నడిచేలా పరిస్థితులు కల్పించడం ఇక్కడ కీలకంగా మారింది. మరికొందరు సైతం వసూళ్లలో తమదైన ముద్ర వేస్తున్నా మొత్తంపై సదరు ఉద్యోగి మాత్రం 'కింగ్ మేకర్'గా మారి బాధితులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. మహిళా రోగుల పట్ల సభ్యత చూపని ఈయన ప్రవర్తన పట్ల తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉన్నత స్థాయిలో అండదండలు: మొత్తంగా జిల్లాలోనే 'కింగ్ మేకర్'గా మారిన సదరు ఉద్యోగి అధికారుల అండ చూసుకుని చక్రం తిప్పుతున్నారు. పైస్థాయిలోని పరిచయాలను ఆసరాగా చేసుకుని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నా ఎవరూ ప్రశ్నించలేని విధంగా పరిస్థితి తయారైంది. దీనికి ఆ ఇద్దరి మధ్య మైత్రి కీలకంగా కనిపిస్తోంది. తమ వ్యవస్థపై చిన్నపాటి ఆరోపణ వచ్చినా విరుచుకుపడటం, ఎదుటి వారిపై మాటల తూటాలు పేలుస్తూ ఊగిపోయే సదరు అధికారులు ఇంత జరుగుతున్నా పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. కింది స్థాయి నుంచి ఎదిగిన ఒక అధికారి 'ఆయన'కు అన్నీతానై నిలవడం పరిస్థితి జఠిలంగా మారుతోంది. ప్రస్తుతం ఒక వ్యవహారానికి సంబంధించి సదరు అధికారిపై ప్రత్యేక 'విచారణ' జరుగుతోంది. అందులో నుంచి బయటపడేందుకు ఆ అధికారి విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక్కడ అధికారి వ్యవహారాన్ని పక్కనపెడితే.. అన్నీ తానై చక్రం తిప్పుతూ 'కింగ్ మేకర్'గా మారిన సదరు ఉద్యోగి వసూల్‌రాజాగా మారటం సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు, సదరు సర్వీసు పెద్దలు ప్రత్యేకంగా దృష్టి సారించి వ్యవస్థను చక్కదిద్దితే బాధితులకు సత్వర న్యాయం చేసినట్లవుతుంది.

గండికోటలో ఘనమైన ఆతిథ్యం



ఆతిథ్య కేంద్రంగా మారనున్న గండికోట గ్రామం

(మొదటి పేజీ తరువాయి) సిమెంటు పూలకుండీల్లోనే చెట్లను ఉంచి ఉద్యానంగా రూపొందించే కార్యక్రమం చేపడుతున్నారు. లేజర్ లైటింగ్ మధ్య కోట అందాలు కనిపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అదే ప్రత్యేకం: ప్రస్తుతం గండికోటలో అభివృద్ధి పనులకు అడుగులు పడుతుండటం బాగానే ఉన్నా ఇక్కడ ఆతిథ్యం ప్రధాన సమస్యగా మారింది. ప్రస్తుతం హరిత అతిథిగృహం మాత్రమే ఉంది. ఇందులోనూ అరకొరగానే గదులున్నాయి. సరైన నిర్వహణ లేకపోవడంతో అవి ఉండీలేనట్లుగా తయారయ్యాయి. దీనికితోడు యాత్రికుల సంఖ్య అంతంతమాత్రంగానే ఉంది. దీంతో పర్యటకశాఖ వర్గాలు సైతం భోజనం ఏర్పాటుకు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో ఇక్కడ కొత్త అతిథి గృహాల నిర్మాణం చేపట్టాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదు. అంతకంటే మించి వాటి నిర్వహణకు అనేక మంది సిబ్బంది అవసరం. వీటన్నింటనీ దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా జిల్లా యంత్రాంగం, పర్యటకశాఖ అధికారులు సామాజిక ఆతిథ్యాన్ని పెంచిపోషించేందేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఇక్కడ సామాజిక ఆతిథ్యం అంటే గండికోట గ్రామంలోనే వచ్చే యాత్రికులకు విడిది ఏర్పాటు చేయడమే. ప్రస్తుతం ఈ గ్రామంలో 120 మేర గృహాలున్నాయి. ఇందులో మెరుగ్గా ఉన్న గృహాలను కొన్నింటిని ఎంపిక చేయనున్నారు. సంబంధిత ఇంటి యజమానులతో చర్చించి అందులోనే ఒక్కో గదిని యాత్రికులకు కేటాయించేలా ఒప్పించటానికి కృషి చేస్తున్నారు. ఆ గదుల్లో యాత్రికులకు ఇబ్బంది లేని రీతిలో మంచం, పరుపు, ఏసీ, మరుగుదొడ్డి.. ఇలా అన్ని వసతులు కల్పిస్తారు. ఆ ఏర్పాట్లకు అవసరాన్ని అనుసరించి అధికారులు నిధుల సాయం అందిస్తారు. ఇక్కడ గది నిర్వహణ సంబంధిత ఇంటి యజమానులే చూసుకోవాల్సి ఉంటుంది. యాత్రికులు ఎన్ని రోజులుంటే అంత అద్దె సదరు ఇంటి యజమానికి చెల్లిస్తారు. తద్వారా గ్రామస్థులకు ఆదాయ మార్గాన్ని కల్పించాలనేది దీని ఉద్దేశం. తద్వారా ప్రభుత్వంపై కొత్త నిర్మాణాలు లేకుండా భారం తప్పనుండగా యాత్రికులకు విడిది, స్థానికులకు ఆదాయం సమకూరుతుందన్నది లక్ష్యం. యాత్రికులకు ఆహారాన్ని సదరు ఇంటి యజమానులే అందించే దిశగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒకవేళ ఈ విషయంలో ఇబ్బంది కలిగితే సమీపంలో హరిత అతిథి గృహం నుంచి 'మొబైల్ బుకింగ్' ద్వారా ఆహారం, తినుబండారాలు అందేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం 20 మంది వరకు ఇంటి యజమానులు ఈ తరహా ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధపడగా.. మరో 10 కుటుంబాలు తమకూ అవకాశమివ్వాలంటూ అధికారులను అభ్యర్థించాయి.

ఆకర్షణీయ ఏర్పాట్లు

గండికోటలో సామాజిక ఆతిథ్యం ఓ ఎత్తయితే.. పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఓవర్‌క్రాఫ్ట్ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణీయం కానుంది. నేల, నీటిపై వాయువేగంతో నడిచే దాన్ని పెన్నాలోయ నుంచి మైలవరం జలాశయంలో వినియోగించనున్నారు. విశాఖ సముద్రతీరంలో ఇప్పటికే ఓ ప్రైవేటు సంస్థ వీటిని నిర్వహిస్తుండగా.. అక్కడి నుంచి ఒకటి కడప జిల్లాకు రానుంది. తద్వారా పర్యటకులకు ఆనందం పంచనున్నారు. పారామోటరింగ్, ట్రెక్కింగ్, జిప్‌వాక్, స్కైవాక్ ఇక్కడ మరో ప్రత్యేకత. వీటి ఏర్పాటు కోసం అధికారులు ఇప్పటికే మూడు ప్రాంతాలను పరిశీలించారు. ఎక్కడ నిర్మించాలన్న దానిపై చర్చ జరుగుతోంది. త్వరలోనే ఈ పనులు ప్రారంభం కానుండగా.. ఇప్పటికే ఈ అడ్వెంచర్స్‌కు సంబంధించి కొన్ని టెండర్ల ప్రక్రియ పూర్తిచేసుకున్నాయి. హార్సిలీహిల్స్, ఓర్వకల్లు ప్రాంతాల్లో జిప్‌లైన్‌కు ఆదరణ ఉండటంతో ఆ దిశగా అడుగేస్తున్నాయి. మొత్తంగా ప్రస్తుతం రూ.3 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయగలిగారు. మరో రూ.3 కోట్ల పనులకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. మొత్తంగా రూ.6 కోట్లతో ప్రస్తుతం గండికోట పర్యటకాభివృద్ధికి కృషి జరుగుతోంది. మరిన్ని నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే కడప-కర్నూలు జిల్లాల్లోని పలు పర్యటక ప్రాంతాలను కలుపుతూ హెరిటేజ్ సర్క్యూట్ ఏర్పాటుకు వీలుగా రూ.100కోట్ల నిధులు మంజూరు కోరుతూ ప్రతిపాదనలు వెళ్లాయి.

ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం

ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన గండికోటను పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే రూ.3 కోట్ల మేర పనులకు ప్రణాళికలు సిద్ధం చేశాం. కొన్ని టెండర్ల దశలో ఉన్నాయి. జిప్‌వాక్, రోప్‌వాక్ తదితరాలను ఏర్పాటు చేస్తున్నాం. ఓవర్‌క్రాఫ్ట్ ఇక్కడ ఆకర్షణీయం కానుంది. విశాఖ నుంచి ఓ ప్రైవేటు సంస్థ ఆరునెలలపాటు గండికోటలో అందుబాటులో ఉంచనుంది. ఇప్పటికే వారు పరిశీలించి వెళ్లారు. అలాగే సామాజిక ఆతిథ్యానికి పెద్దపీట వేస్తున్నాం. గ్రామాన్నే విడిది కేంద్రంగా మార్చేందుకు కసరత్తు ఆరంభించాం. వచ్చే గండికోట ఉత్సవాలకల్లా అన్ని పనులు పూర్తిచేసి పర్యటకులకు సకల సదుపాయాలు అందుబాటులో ఉంచాలనేదే ధ్యేయం. ఆ దిశగా పనులు జరుగుతున్నాయి.

- బాబూరావునాయుడు, జిల్లా కలెక్టర్

నాలుగో సింహం.. నయా సంక్షేమం



అన్ని ఉద్యోగాలు ఓ ఎత్తైతే.. పోలీసు ఉద్యోగం మరో ఎత్తు.. బయటికి వెళ్లిన పోలీసు తిరిగి ఇంటికి ఎప్పుడు వస్తారో తెలియదు. అన్ని శాఖల ఉద్యోగులు రోజుకు ఎనిమిది గంటలు పని చేస్తే పోలీసులు మాత్రం 24 గంటల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రజలకు రక్షణతో పాటు ఎవరైనా రాజకీయ నాయకులు, వీఐపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి ఇలా ఎవరొచ్చినా పోలీసులుండాల్సిందే. పోలీసులు లేనిదే ఏ పని జరగదు. విధులతో సతమతమవుతుంటారు. ఏ క్షణం ఎక్కడుంటారో వారికే తెలియదు. ఎక్కడ పోలీసు అవసరమైతే అక్కడికి వెళ్లాల్సిందే. పైగా క్రమశిక్షణ కలిగిన శాఖ పోలీసు శాఖ. ఉన్నతాధికారుల ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలి. కొన్ని సందర్భాల్లో విధుల నిర్వహణలో భాగంగా వారాల తరబడి కుటుంబాలకు దూరం కావాల్సి వస్తుంది. పోలీసులు విధులకు కోసం బయటికి వెళ్లినప్పటికీ ఇంటి వద్ద ఉన్న మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడకుండా వారికి ఉపయోగపడే అన్ని రకాల వస్తువులను అందుబాటులో ఉంచారు.

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే

జిల్లావ్యాప్తంగా మూడు వేల మంది పోలీసులు, 735 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరి సంక్షేమం కోసం ఎస్పీ బాబూజీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తొలుత పోలీసు సంతోషంగా ఉంటే విధులు సంతోషంగా చేయగలరని అప్పుడే శాంతిభద్రతలు బాగుంటాయని ఎస్పీ నినాదం. పోలీసు ఉద్యోగం ఎంతో క్లిష్టతరమైంది. ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. కత్తి మీద సాములాంటిది. పోలీసులు రాత్రి వేళల్లో మేల్కొని విధులు నిర్వహిస్తే మనం హాయిగా నిద్రపోతాం. అలాంటి పోలీసుల సంక్షేమానికి ఎస్పీ తన వంతు కృషి చేస్తున్నారు. పోలీసు కుటుంబాల కోసం ఎన్నో రకాల సదుపాయాలు కల్పించారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్, ఆసుపత్రి, జిమ్, నీటి శుద్ధి కేంద్రం, దర్జీ, కటింగ్ దుకాణం, పార్కు, కళ్యాణమండపం లాంటివి పోలీసు లైన్‌లో ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో పోలీసులు హాయిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎన్ని రోజులైన బయటికి వెళ్తున్నారు. ఎస్పీ సంక్షేమ కార్యకలాపాల పట్ల పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దర్జీ విభాగం



పోలీసు సంక్షేమంలో భాగంగా దర్జీ విభాగాన్ని కేటాయించారు. పోలీసు కుటుంబాలకు అతి తక్కువ ధరకు దుస్తులు కుట్టించి ఇస్తారు. కేవలం రూ.150లకే చొక్కా, ఫ్యాంటు కుట్టిస్తారు. పైగా నాణ్యమైన పరికరాలను ఉపయోగిస్తారు. బయట చొక్కా, ఫ్యాంటుకు రూ.700 నుంచి రూ.1000 వరకు తీసుకుంటున్నారు. కానీ పోలీసు దర్జీ విభాగంలో మాత్రం రూ.150లకే కుట్టిస్తారు. ఒక్కో జతపై రూ.500 వరకు ఆదా అవుతుంది. స్పెషల్ పార్టీ పోలీసులకు ఉచితంగా దుస్తులను ఇస్తారు. పోలీసు కుటుంబాలందరు సద్వినియోగం చేసుకుంటున్నారు.

గ్యాస్



పోలీసు కుటుంబాలకు అందుబాటులో భారత్ గ్యాస్ గోదాం ఏర్పాటు చేశారు. బయట కంటే పోలీసులకు తక్కువ ధరకు వాయుబండలను ఇస్తారు. ఒక్కో గ్యాస్‌బండ రూ.6[illegible]లకు ఇస్తారు. పోలీసుల కుటుంబాల వారందరూ ఇక్కడి నుంచే గ్యాస్‌ను తీసుకెళ్తారు. వెళ్లిన వెంటనే ఇస్తారు. ఏ మాత్రం ఇబ్బందులుండవు. [illegible]గా పోలీసు లైన్‌లో ఏర్పాటు చేశారు. పోలీసు కుటుంబ సభ్యులు వెళ్లి సులువుగా తెచ్చుకునేందుకు వీలు ఉంటుంది. వేచి ఉండాల్సిన అవసరం లేదు.

నీటి శుద్ధి కేంద్రం



పోలీసు కుటుంబాలు ఆరోగ్యంగా ఉండేందుకు పోలీసు కుటుంబాలందరికీ అతి తక్కువ ధరకు శుద్ధి నీటిని అందచేస్తున్నారు. 25 లీటర్ల క్యాన్ కేవలం రూ.3.10 ఇస్తున్నారు. కడపలో ఉన్న 177 పోలీసు కుటుంబాలు ఈ నీటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. రోజుకు ఒక క్యాన్ మాత్రమే ఇస్తారు. అత్యవసరమైతే ఉన్నతాధికారుల అనుమతితో మరో క్యాన్ ఇస్తారు. నెలకు వంద రూపాయల మాత్రం ఖర్చు అవుతుంది. బయట శుద్ధి నీటిని కొనాలంటే రూ.5 నుంచి రూ.7 వరకు ఉంటుంది. అతి తక్కువ ధరకే మంచి నీరు అందిస్తున్నారు.

కల్పతరువు

పోలీసు సంక్షేమం భాగంగా కల్పతరువు చాలా ముఖ్యమైంది. ఇక్కడ ఉండని వస్తువులంటూ ఉండవు. ప్రతి ఒక్క నిత్యావసర వస్తువులు దొరుకుతాయి. పోలీసులు విధుల కోసం బయటికి వెళ్లినప్పుడు వారి కుటుంబ సభ్యులెవరైనా వచ్చి తీసుకునేందుకు వీలుగా ఉంది. పైగా డబ్బులు చెల్లించాల్సి ఉండదు. జీతంలో కట్ చేస్తారు. ఒక్కో కానిస్టేబుల్ రూ.5 వేలు విలువ చేసే సామాగ్రిని తీసుకెళ్తారు. డబ్బులు లేవనే బాధ ఉండదు. బయటి మార్కెట్ కంటే ఒక్కో వస్తువుపై రూపాయి నుంచి రూ.5 వరకు తగ్గింపుతో పాటు నాణ్యమైన వస్తువులుంటాయి. డీఎస్పీ ఆధ్వర్యంలో ఓ కమిటీ ఉంది. గుండు పిన్ను మొదలుకుని బియ్యం వరకు అన్ని రకాల నిత్యావసర వస్తువులున్నాయి. కంప్యూటర్ బిల్లును ఇస్తారు. స్వైపింగ్ విధానం కూడా ఉంది. కొత్తగా ప్రొద్దుటూరులో కూడా ఏర్పాటు చేశారు. త్వరలో కల్పతరవు, సీపీసీ క్యాంటీన్ రెండింటినీ ఒక్కటి చేయనున్నారు. త్వరలో ప్రారంభిస్తారు.





అత్యాధునికమైన జిమ్

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కడపలో అత్యాధునికమైన జిమ్ ఏర్పాటు చేశారు. మాజీ డీజీపీ రాముడు గత ఏడాదిలో ప్రారంభించారు. ఏసీ కలిగి ఉంది. అన్ని రకాల వ్యాయామాలు చేసేందుకు వీలుగా సామగ్రి ఉంది. పోలీసులు వారి పిల్లలు వచ్చి ఉచితంగా వ్యాయామం చేయించుకుని వెళ్లొచ్చు. కండల వీరులుగా పోలీసులు మారుతారు. చాలా మంది పోలీసులు ఈ జిమ్‌ను ఉపయోగించుకుంటున్నారు. నిర్వహణ ఖర్చులు కోసమని అతి తక్కువ డబ్బులు వసూలు చేస్తారు. అలానే ఏసీ కటింగ్ దుకాణాన్ని ఏర్పాటు చేశారు. అతి తక్కువ ధరకు కటింగ్ చేస్తారు.



ఉమేష్ చంద్ర కల్యాణ మండపం

జిల్లాలోని ఉన్న పోలీసుల భాగస్వామ్యంతో ఉమేష్ చంద్ర కళ్యాణ మండపాన్ని నిర్మించారు. అప్పట్లో చందాలు వేసుకుని దీనిని నిర్మించారు. నగరం నడి మధ్యలో అన్ని రకాల వసతులతో దీనిని నిర్మించారు. పోలీసు కుటుంబాలు వారి రక్త సంబంధీకుల వివాహాలు, ఇతరత్రా శుభకార్యాలు జరుపుకోవాలంటే కేవలం రూ.4 వేలు ఇస్తే సరిపోతుంది. బయటి వ్యక్తుల నుంచి సుమారు రూ.30 వేలు వరకు వసూలు చేస్తారు. అయినప్పటికీ ఉమేష్ చంద్ర కళ్యాణ మండపానికి మంచి ఆదరణ ఉంది. విశ్రాంత పోలీసులు కూడా దీనిని ఉపయోగించుకుంటున్నారు. దీని వల్ల సిబ్బందికి ఎంతో డబ్బు ఆదా అవుతోంది.

పోలీసు ఆసుపత్రి

జిల్లాలో ఉండే పోలీసు కుటుంబాలందరికీ ఎంతో ఉపయోగపడుతోంది పోలీసు ఆసుపత్రి. ఇక్కడ అన్ని రకాల జబ్బులకు ఉచితంగా వైద్యంతో పాటు మందులను ఇస్తున్నారు. ఇక్కడ ల్యాబ్ సౌకర్యం కూడా ఉంది. జ్వరం, జలుబు, గాయాలు, ఇతరత్రా జబ్బులకు వైద్యం చేస్తారు. ఇద్దరు వైద్యులు, మరో ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ఎక్కువగా కడపలో ఉన్న పోలీసు కుటుంబాల వారు ఎక్కువగా దీనిని ఉపయోగించుకుంటున్నారు. పెద్ద జబ్బులు వస్తే బయటికి తీసుకెళ్తారు. అది కూడా పోలీసు భద్రత పథకం ద్వారా మెరుగైన వైద్యం అందిస్తారు.



పోలీసు సంక్షేమ నిధి

పోలీసు సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారు. ఈ విధానం ఎప్పటి నుంచో ఉంది. హోంగార్డు నుంచి పైస్థాయి వరకు ఎవరైనా చనిపోతే వారికి పోలీసు సంక్షేమ నిధి నుంచి రూ.2 లక్షలు ఇస్తారు. తిరిగి ఈ డబ్బులు చెలించాల్సిన అవసరం ఉండదు. పోలీసు సంక్షేమం కోసం ప్రతి ఒక్క పోలీసు జీతం నుంచి వంద రూపాయల మేరకు పట్టుకుంటారు. ఈ విధానం వలన ఎంతో మందికి ఉపయోగపడుతోంది.

హోంగార్డులకు ఎంతో ఊరట



పోలీసు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా పోలీసులతో సమానంగా హోంగార్డులకు కూడా సంక్షేమ పథకాలను అమలు చేయడం వల్ల తమకు ఎంతో ఊరట కలిగిస్తోంది. ముఖ్యంగా కల్పతరువులో నెలకు రూ.3 వేలు వరకు నిత్యావసర సరకులు ఇస్తారు. చేతిలో డబ్బులు లేకపోయిన ఫర్వాలేదు. జీతంలో పట్టుకుంటారు. అలానే కేవలం రూ.3.10 పైసలకు శుద్ధ నీటిని అందచేస్తున్నారు. వీటితో పాటు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

- నరసింహారెడ్డి, హోంగార్డు, కడప

సంక్షేమానికి పెద్ద పీట



జిల్లా పోలీసు అధికారి బాబూజీ పోలీసు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. మేము చాలా సంతోషంగా ఉన్నాం. ఇంటి వద్ద భార్యా పిల్లలు ఒంటరిగా ఉన్నప్పటికీ ఏమాత్రం ఆందోళన అవసరం లేదు. ఎందుకంటే అన్ని అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా కల్పతరువు మమ్మల్ని ఎంతో ఆదుకుంటోంది. బయట కంటే ఇక్కడ చాలా తక్కువ ధరలకు వస్తువులను ఇస్తున్నారు. పైగా నాణ్యత బాగున్నాయి. ఎస్పీకి రుణపడి ఉన్నాం.

- చక్రపాణి, ఏఆర్ కానిస్టేబుల్, కడప

ఎవరైన వచ్చి తీసుకెళ్లవచ్చు



పోలీసు ఉద్యోగమంటే ఎప్పుడు ఎక్కడ ఉంటామో తెలియదు. కొన్ని సందర్భాల్లో వారాల తరబడి బయటికి వెళ్లాల్సి వస్తుంది. అప్పుడు ఇంటి గురించి ఆలోచన ఉండదు. ఎందుకంటే పోలీసుల కోసం ఎస్పీ అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచారు. మేం బయటికి వెళ్లినప్పుడు ఇంట్లో భార్యా పిల్లలైనా వచ్చి వస్తువులను తీసుకెళ్లేందుకు ఎంతో వీలుగా ఉంటుంది. కల్పతరువు, శుద్ధి నీరు, జిమ్, దర్జీ, తదితర సౌకర్యాలను కల్పించారు. **- భాస్కర్‌రెడ్డి హెడ్‌కానిస్టేబుల్, చిట్వేలి**

చాలా ఉపయోగాలున్నాయి



జిల్లా పోలీసు అధికారి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు వల్ల చాలా ఉపయోగాలున్నాయి. కల్పతరువులో ప్రతి ఒక్క వస్తువు దొరుకుతుంది. పైగా ధర తక్కువ, నాణ్యతగా ఉంటుంది. ఎప్పుడొచ్చిన తీసుకెళ్లవచ్చును. జీతంలో పట్టుకుంటారు. అన్ని వస్తువులు ధర తక్కువే. మేము సంతోషంగా విధులు నిర్వహిస్తున్నాం.

- అయ్యవారయ్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, కడప

పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యం



పోలీసు సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నాను. పోలీసులు బాగుంటే పాలన బాగుంటుంది. వారి సంక్షేమం కోసం ఎంత దూరమైన వెళ్తాను. అలానే ఆరోగ్య పరంగా వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నాం. ఏదైన చికిత్స అవసరమైతే తామే చేయిస్తున్నాం. త్వరలో కొత్తగా కల్పతరువు, సీపీసీ రెండింటినీ ఒక్కటిగా చేస్తున్నామని చెప్పారు. పోలీసులు విధుల కోసం బయటికి వెళ్తే భార్యాపిల్లలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాం. ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తాం.

- బాబూజీ, జిల్లా పోలీసు అధికారి, కడప



అమ్మాయిల చూపు.. ఉద్యోగం వైపు



యోవేవి (కడప, న్యూస్‌టుడే): ఉద్యోగం పురుష లక్షణం.. అది నాటి మాట.. ఉద్యోగం యువతి లక్షణం.. ఇది నేటి మాట.. ప్రస్తుత రోజుల్లో అమ్మాయిలు ప్రతి విషయంలోనూ అబ్బాయిలతో సమానంగా పోటీ పడుతున్నారు. ఏ రంగంలోనూ తామేమి తక్కువ కాదంటూ నిరూపిస్తున్నారు. ఏ కళాశాలలో చూసినా అమ్మాయిలు తక్కువ, అబ్బాయిలు ఎక్కువగా ఉండే వారు. కానీ యోగి వేమన విశ్వవిద్యాలయంలో దీనికి భిన్నంగా ఉంది. 2017-18 విద్యా సంవత్సరంలో అమ్మాయిలు ఎక్కువ, అబ్బాయిలే.. తక్కువగా యోవేవిలో ఉన్నారు. జిల్లాలో యువతుల సగటు వివాహ వయస్సు పెరిగింది. అక్కడక్కడ మారుమూల గ్రామాల్లో బాల్య వివాహ సంఘటనలు వెలుగులోకి వస్తున్నా.. మెజార్టీ యువతులు మాత్రం ఉద్యోగం వచ్చిన తర్వాతే పెళ్లని ఖరాఖండిగా చెబుతున్నారు.

విశ్వవిద్యాలయంలో పెరుగుతున్న సంఖ్య : యోగి వేమన విశ్వ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య 1500 మంది ఉండగా ఇందులో ఈ సంవత్సరం 850 మంది వరకు యువతులే ఉన్నారు. అయితే వీరి చదువు విషయంలో ఇప్పటికీ కొంత మంది తల్లిదండ్రులు వెనకాడుతున్నారు. పది, ఇంటర్ పూర్తవ్వగానే ఎక్కువ మంది అమ్మాయిలకి వయసొచ్చింది. . సంబంధాలు చూద్దాం అంటుంటారు. గతంలో అమ్మాయిలు.. తల్లిదండ్రులు చెప్పిన విధంగానే పెళ్లికి అంగీకరించే వారు. కానీ నేడు అమ్మాయిలు ఆలోచించే విధానంలో మార్పు వచ్చింది. ఏదైనా ఉద్యోగం సాధించి జీవంతంలో స్థిరపడ్డాకే పెళ్లి చేసుకుంటామని గట్టిగా చెబుతున్నారు.

◆ యుక్త వయస్సు రాగానే పెళ్లి చేయడమే లక్ష్యంగా తల్లిదండ్రులు ఒకప్పుడు ఆలోచించే వారు. చదువుకుంటున్న సమయంలోనే పెళ్లి చేసే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతోంది. దీనికి తోడు ఉపకార వేతనాలు, ఉద్యోగాలలో అధిక శాతం మహిళలకు కేటాయించడం, ఉన్నత విద్యాసంస్థలు అందుబాటులోకి రావడంతో భవిష్యత్తే లక్ష్యంగా అమ్మాయిలు దూసుకుపోతున్నారు. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ విడుదలవుతున్న ఫలితాల్లో బాలికలదే పైచేయిగా ఉంటోంది. ఈ ఏడాది వచ్చిన పదో తరగతి, ఇంటర్, ఎంసెట్, నీట్ తదితర ఫలితాల్లో అమ్మాయిల హవానే నడిచింది. జిల్లాలోని ప్రతి పది మంది అమ్మాయిల్లో ఐదు మంది ఉద్యోగాలు సాధించాకే పెళ్లి చేసుకునేందుకు ముందుకు వస్తున్నట్లు వివాహ వేదికల సమాచారం. ప్రస్తుతం అమ్మాయిలు కూడా అబ్బాయిలకు దీటుగా జీవితంలో స్థిరపడ్డాక పెళ్లంటున్నారు. వివాహ వయసు వచ్చినా పట్టించుకోవడం లేదు. కాలంలో వస్తున్న మార్పును అమ్మాయిల తల్లిదండ్రులు.. స్వాగతిస్తున్నారు.

తల్లిదండ్రుల్లోనూ మార్పు



ప్రస్తుతం సగటు వధువు వివాహ వయసు పెరగడానికి కారణం తల్లిదండ్రులే. గతంలో అమ్మాయికి 14, 15 ఏళ్లు దాటగానే వివాహం చేయాలని తల్లిదండ్రులు ఆలోచించే వారు. ప్రస్తుతం ఉన్నత విద్య పూర్తి చేశాక, జీవితంలో స్థిరపడ్డాక పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాం. పల్లెల్లో పట్టణాల్లో ఇరుగు పొరుగు కుటుంబాలకు చెందిన ఆడ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధిస్తుండటంతో, సమీపంలోని మిగిలిన అమ్మాయిల తల్లిదండ్రులు కూడా ఉన్నత చదువులు చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు. పది, ఇంటర్‌తో కాకుండా డిగ్రీ, పీజీల్లో కూడా అమ్మాయిలను చేర్పించడానికి ముందుకు వస్తున్నారు..

- వైష్ణవి, మూడో సంవత్సరం విద్యార్థి

అత్తారింటిలోనూ గౌరవం



ఉద్యోగం సాధించాక పెళ్లయితే అత్తారింటికిలోనూ గౌరవం లభిస్తుంది. ఏదో ఒక రంగంలో కుదురుకున్నాకే పెళ్లి చేసుకుంటే జీవితం సాఫీగా సాగుతుంది. మన సమాజంలో అమ్మాయి చదువుకోకపోవడంతో పెళ్లి చేసుకున్న తరువాత బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలనే ఆంక్షలు ఉన్నాయి. అమ్మాయిలు ఉన్నత చదువులు చవుదువుకున్న తరువాత ఇలాంటి ఆంక్షలన్నీ మాయమై పోయాయి.

- నాగజ్యోతి, మూడో సంవత్సరం విద్యార్థిని

మార్పు మన మంచికే



గతంలో కడప జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలోని అమ్మాయిల్ని ఉన్నత చదువులు చదివించేందుకు తల్లిదండ్రులు ఇష్టపడే వారు కాదు. అందుకు కారణం పేదరికం కూడా అడ్డు వచ్చేది. ఇప్పుడు ఆ సమస్య లేకుండా ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇస్తుండడంతో మేము కూడా ఉన్నత చదువులు చదువుకుంటున్నాం. గతంలో పది, ఇంటర్ పూర్తవ్వగానే పెళ్లి చేసే వారు. ప్రస్తుతం మా తల్లిదండ్రుల ఆలోచనల్లో కూడా మార్పు వచ్చింది. ఉద్యోగం వచ్చే వరకు చదువుకోమని చెబుతున్నారు. బాగా చదువుకొని స్థిరపడిన తర్వాతే పెళ్లి గురించి ఆలోచించాలనుకుంటున్నాం.

- శ్వేత, ఎంసీఏ మూడో సంవత్సరం

ఇద్దరూ ఉద్యోగం చేస్తేనే..



ఈ కాలంలో భార్యా, భర్త ఉద్యోగం చేస్తేనే కుటుంబం గడుస్తుంది. పెరిగిన ఖర్చులకు ఒక్కరు సంపాదిస్తే కుటుంబం గడపడం కష్టమవుతున్న ఈ తరుణంలో భార్య, భర్త ఉద్యోగాలు చేయక తప్పడం లేదు. దీంతో పురుషులతో పాటు మహిళలూ.. ఉన్నత విద్య అభ్యసించడం చాలా మంచిది. అమ్మాయిలు ఉద్యోగాలు సాధించాకే పెళ్లి చేసుకోవడం చాలా ఉత్తమమైన పని అని నేను భావిస్తున్నాను. తల్లిదండ్రులను ఉన్నత విద్య చదువుకొని ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లి చేసుకుంటామని అడిగితే వారు మాత్రం కాదంటారా.. కచ్చితంగా ఒప్పుకుంటారు.

- సి.దివ్యతేజ, పీజీ రెండో సంవత్సరం విద్యార్థిని

నిర్భయంగా జీవించవచ్చు



పెళ్లి అంటేనే చాలా మంది అమ్మాయిలు భయపడుతుంటారు. ఎందుకంటే అత్తారింటిలో ఎలా జీవితం గడపాలో తెలియని భయం కొంత ఉంటుంది. అలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలంటే మన కంటూ ఒక ఉద్యోగం ఉంటే, ధైర్యంగా పెళ్లి చేసుకొని అత్తారింటికి వెళ్లవచ్చును. అక్కడ ధైర్యంగా జీవితం గడపవచ్చు.

- డి.రెడ్డి శిల్పా, వృక్షశాస్త్రం రెండో సంవత్సరం విద్యార్థిని

చదువు వృథా కాకూడదు



ఎంతో కష్టపడి తల్లిదండ్రులు ఉన్నత చదువులు వరకు చదివిస్తారు. అంతే కష్టపడి ఏదో సాధించాలనే తపనతో చదువుకుంటాం మేము. కానీ తల్లిదండ్రులు బాధ్యత తీర్చుకోవడానికి ఉద్యోగం రాకముందే పెళ్లి చేసి, కష్టపడి చదివిన చదువంతా వృథా చేస్తారు. ఉద్యోగం వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుంటే చదివిన చదువు వృథా కాకుండా పోతుంది. తమ పిల్లలను తల్లిదండ్రులు అర్థం చేసుకొకుంటే ప్రతి అమ్మాయి జీవితం పెళ్లి అయిన తర్వాత సుఖాంతంగా ఉంటుంది.

- మౌనిక, జంతుశాస్త్రం రెండో సంవత్సరం విద్యార్థిని

ఛార్జి చేస్తే రయ్.. రయ్



ఈ నగరానికి ఏమైంది.. ఒకవైపు.. పొగ.. మరోవైపు హోరెత్తే శబ్దాలు.. ఎవరూ నోరు మెదపరేంటి..? ఈ ప్రశ్నకు ఓ ముగ్గురు సమాధానం కనుగొన్నారు. పొగ.. శబ్ద కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడాలని దీక్ష పూనారు. అంతే మూడు ఎలక్ట్రిక్ ఆటోలు వచ్చేశాయి.. ఛార్జింగ్ చేస్తే చాలు రయ్.. రయ్ మంటూ దూసుకుపోతుంది. ఎనిమిది గంటల పాటు ఏకబిగిన నడుస్తుంది. ఏడురోడ్ల కూడలి వద్ద తీసినదీ చిత్రం

పట్టుజారితే గాల్లోనే.. 'పంచ' ప్రాణాలు




అసలే బుల్లి వాహనం.. దానిపై అయిదురు చిన్నారులు.. వయస్సుకు మించిన పనులు. ఏ మాత్రం పట్టుజారినా పంచ ప్రాణాలు గాల్లోనే. ఇద్దరు మాత్రమే వెళ్లే ఈ వాహనంలో అయిదుగురు వెళ్తున్నారు. అదీ 80 కిలోమీటర్ల వేగంతో బిల్టప్ కూడలి వద్ద కన్పించిందీ చిత్రం. ఈ ప్రధాన రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. పోలీసులు, పిల్లల తల్లిదండ్రులు ఎవరూ వీరిని పట్టించుకోకపోవడం గమనార్హం.

గూడంటే గిజిగాడిదే

అనగనగా ఓ గిజిగాడు.. తనకో గూడు కట్టుకోవాలనుకున్నాడు.. శత్రువులకు చిక్కకుండా చిటారుకొమ్మను ఎంచుకున్నాడు.. జాలరులు సైతం ఆశ్చర్యపోయేలా వలలా అల్లకం మొదలుపెట్టాడు.. వడ్రంగి ముచ్చటపడేలా గదులను నిర్మించాడు.. చేనేతలను గుర్తుకు తెచ్చేలా గూడును చుట్టేశాడు.. భవన నిర్మాణ కార్మికులు ఔరా అనేలా గదిని పూర్తి చేశాడు. తన పిల్లలకు రక్షణ కల్గించేలా గూడును పూర్తి చేశాడు. గిజిగాడు అంటే మజాకానా అనేలా పూర్తి చేశాడు. ఖాజీపేట శివారులో ఈనాడుకు చిక్కిన చిత్రాలు ఇవి. ఒక చిన్న పిట్టకు ఉన్న పరిజ్ఞానం ఆశ్చర్యం కల్గించక మానదు.

చిత్రాలు: శ్రీనివాస పట్నాయక్



ఖాజీపేట కేసీ కాలువ పక్కన గూడు కడుతున్న గిజిగాడు

ఒక్కో పుల్లను తెచ్చి.. ఇంటిని అల్లుతున్న గిజిగాడు

ఉక్కు పరిశ్రమతోనే సీమకు భవిత

52వ రోజు దీక్షలలో ముస్లిం మహిళలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కడప ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి కూడలిలో దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ దీక్షలు ఆదివారంతో 52వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో ముస్లిం మహిళలు, వారి బిడ్డలతో కలిసి కూర్చున్నారు. దీక్షలను వైకాపా కౌన్సిలర్ బోలా పద్మావతమ్మ ప్రారంభించి, మాట్లాడుతూ.. కడప జిల్లా అభివృద్ధి కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుపడుతున్నాయని విమర్శించారు. కడపలో ఉక్కు పరిశ్రమ రాకుండా చేస్తున్న రాజకీయాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాయలసీమలోని అత్యంత వెనుకబడిన జిల్లా అని, కరవుతో రైతులు ఆత్మహత్యలు, నిరుద్యోగులు ఉపాధికి వలసలు, బతుకుదెరువుకు విదేశాలకు వెళ్లి జైళ్లలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మహిళలు వేశ్యా గృహాలకు అమ్మబడుతున్నారని, ఇదే కొనసాగితే ఈ ప్రాంతం దారుణంగా మారుతుందని అన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం లేదన్న కేంద్ర ప్రభుత్వం, వైఎస్ హయాంలో బ్రహ్మణికి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. నీచ రాజకీయాలు మాని, జిల్లా కూడా ఏపీలో, భారతదేశంలో ఉందన్న విషయాన్ని గ్రహించి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాకపా నాయకులు రాజు, శేఖర్, మగ్బూల్, తస్లీం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైకాపా కౌన్సిలర్ బోలా పద్మావతమ్మ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూంది, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO — ఉదయం: 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్శిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో అమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్ల దోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్ల దోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

కంప్యూటర్ విద్య.. మిథ్య

- మూలకు చేరిన కంప్యూటర్లు
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నష్టం



ఈ చిత్రంలో కనిపిస్తున్న విద్యార్థులు కలసపాడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులు. వీరు గత మూడేళ్ల క్రితం నుంచి కంప్యూటరు విద్యకు దూరంగా ఉన్నారు. పాఠశాలలో కంప్యూటర్లున్నా అవి ఎలా ఉంటాయో చూడలేదని విద్యార్థులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల బయట కంప్యూటరు శిక్షణ పొందలేక పోతున్నామన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని కంప్యూటర్లను అందుబాటులోకి తేవడంతోపాటు శిక్షకుడ్ని ఏర్పాటు చేయాలని కోరారు.



నిరుపయోగంగా ఉన్న జనరేటరు

పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సాంకేతిక విద్య తప్పని సరి. పాఠశాలల్లో దశల వారీగా సాంకేతిక విద్యను అందించేందుకు ప్రభుత్వాలు కొన్నేళ్ల క్రితం చర్యలు చేపట్టారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్య అందిస్తామని పాలకులు పదేపదే ప్రకటించలేదు. ఆపై ప్రభుత్వ స్పందన లేకపోవడంతో కంప్యూటరు విద్య లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ఆయా పాఠశాలల్లో కంప్యూటర్లు, పరికరాలు మూలకు చేరాయి. దీంతో కంప్యూటరు విద్య ప్రభుత్వ పాఠశాలల్లో చదువకునే విద్యార్థులకు మిథ్యగా మారింది.

న్యూస్‌టుడే, కలసపాడు : జిల్లాలో 320కిపైగా ఉన్నత పాఠశాలలున్నాయి. 2008లో 220 పాఠశాలలకు కంప్యూటర్లను అందజేశారు. ఒక్కో పాఠశాలకు రూ. 3 లక్షలకు పైగా వ్యయంతో 11 కంప్యూటర్లు, జనరేటరు, ప్రింటరు, టేబుళ్లు, కుర్చీలు, అంతర్జాలంతోపాటు ప్రత్యేక గది, శిక్షకుడ్ని నియమించింది. 2013 వరకు ఒప్పంద పద్ధతిలో శిక్షకులు పనిచేశారు. వారి గడువు పూర్తి అవడంతో విధుల నుంచి తొలగించారు. దీంతో గత 3-4 ఏళ్లుగా కంప్యూటరు శిక్షణ ఇచ్చేవారు లేకపోవడంతో కంప్యూటర్లు మూలకు చేరాయి. వాటిని వాడకపోవడంతో చాలా వరకు చెడిపోయాయి.



ఈ చిత్రంలో కనిపిస్తున్నవి కలసపాడులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గదిలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు. ఈ పాఠశాలలో 6-10 తరగతి వరకు 222 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ 2008లో 11 కంప్యూటర్లు అందజేశారు. 2013 వరకు కంప్యూటరు శిక్షకుడ్ని ఏర్పాటు చేశారు. ఆ తరువాత తొలగించారు. దీంతో మూడేళ్ల క్రితం నుంచి కంప్యూటర్లు, జనరేటరు మూలకు చేరాయి. వాటిని వాడకపోవడంతో కొన్ని కంప్యూటర్లు పాడై ఎందుకూ పనికిరాకుండా పోయాయి.

ఎంతో ఉపయోగం



విద్యార్థులకు సాంకేతిక విద్య ఎంతో అవసరం. భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించేందుకు కంప్యూటరు విద్య ఎంతో దోహదపడుతుంది. కలసపాడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 2 ఏళ్లుగా కంప్యూటరు శిక్షకుడులేక కంప్యూటర్లు మూలకు చేరాయి. నేను ఇటీవలనే తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టా. నిధుల కొరత వల్ల కంప్యూటరు శిక్షకుడిని ఏర్పాటు చేయలేకపోతున్నాం.

- వై.ఓబయ్య, తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు, కలసపాడు.

ప్రభుత్వ చొరవ అవసరం



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటరు విద్యను అందించేందుకు గతంలో ప్రభుత్వం కంప్యూటర్లను అందజేసింది. ప్రస్తుతం శిక్షకులు లేకపోవడంతో కొన్నేళ్లుగా విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరంగా ఉన్నారు. భవిష్యత్తులో కొన్ని పోటీ పరీక్షల్లో కంప్యూటరు విద్య ఉంటేనే విద్యార్థులు రాణించే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కంప్యూటర్లను అందుబాటులోకి తేవడంతోపాటు శిక్షకులనే నియమించాలి.

- వెంగళరెడ్డి, ఉపాధ్యాయుడు, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, కలసపాడు.

చాలా బాధగా ఉంది



ఎగువ రామాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో కొన్నేళ్ల క్రితం రూ. లక్షల వ్యయంతో 11 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. శిక్షకుడు లేకపోవడంతో 3 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. విద్యార్థులు సాంకేతిక విద్య అందకపోవడం చాలా బాధ కలిగిస్తోంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని ఉన్నత పాఠశాలల్లో సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చేలా చూడాలి.

-ఎస్.మస్తాన్‌వలి, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ ఉన్నత పాఠశాల ఎగువ రామాపురం.

డ్రాయింగ్ నేర్చుకున్నా...



కలసపాడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 6 తరగతిలో చేరా. అప్పుడప్పుడు కంప్యూటరు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ నేర్చు కున్నా. ఇప్పుడు అది కూడా మరిచిపోయా. కంప్యూటరు నేర్చుకోవాలని ఉంది. నేర్పేవారు లేరు. పాఠశాలలో కంప్యూటర్లున్నాయి. అవి ఎందుకూ పనికిరాకుండా ఉన్నాయి. ప్రభుత్వం శిక్షకుడ్ని ఏర్పాటు చేయాలి. సాంకేతిక విద్య అందకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడతాం.

- వి.జాన్సన్, 8 తరగతి, కలసపాడు.

సాంకేతిక విద్య పట్ల ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం సాంకేతిక విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లాలో 30కి పైగా పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు ప్రారంభించారు. దశల వారీగా అన్ని పాఠశాలల్లో వీటిని అమల్లోకి తెస్తారు. గతంలో ఉన్నత పాఠశాలల్లో కంప్యూటరు విద్యకు ఏర్పాటు చేసిన శిక్షకుల గడువు ముగియడంతో వారిని తొలగించారు. ఆయా పాఠశాలల్లో కంప్యూటరు పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల వల్ల సమస్యలు ఉన్నాయి.

- జిలానీబాషా, జిల్లా ఉప విద్యాశాఖాధికారి

యుద్ధ క్రీడలతో ఆత్మవిశ్వాసం

రాజంపేటలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు





రాష్ట్ర 4వ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణరాజు.. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కరాటే క్రీడాకారులు

రాజంపేట, న్యూస్‌టుడే : కరాటే వంటి యుద్ధ క్రీడలు మనిషిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణరాజు తెలిపారు. స్థానిక కళాశాలలో కరాటే మాస్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. చదువుకే పరిమితమైతే జీవితంలో రాణించడానికి కావాల్సిన నైపుణ్యాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. వివిధ ప్రాంతాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు వెళ్లడం ద్వారా అక్కడి పరిస్థితులు, తోటి క్రీడాకారులతో కలిపోవడం ద్వారా ఎన్నో కొత్త విషయాలను తెలుసుకుంటారని చెప్పారు. క్రీడలకు నేడు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఎంతోమంది విద్యార్థులు క్రీడా కోటా కింద ఉన్నత చదువులను అభ్యసిస్తున్నారని, చాలామంది క్రీడా కోటాలో ఉద్యోగాలను పొందారన్నారు. కరాటే వంటి క్రీడల్లో శిక్షణ పొందడం ద్వారా శరీరం వేగంగా కదులుతుందని, మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. కరాటే అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రఫీక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో కరాటే క్రీడకు ప్రాచుర్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా రాజంపేటలో నాలుగోసారి రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే పోటీలను నిర్వహించామన్నారు. పోటీల నిర్వాహకుడు మాస్టర్ ఆనంద్ మాట్లాడుతూ కువైట్‌కు చెందిన ఆకాంక్ష సేవా సమతి, అక్షయ సేవా సమితి, మేము సైతం సేవా సమితి, శ్రీకృష్ణార్జున సేవా సమితి సహకారంతో ఈ క్రీడలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కళాశాల పీడీ సుబ్బరాజు, కరాటే అసోసియేషన్ నాయకులు ఫయాజ్, సుధీర్, ఎం.విజయ్, షేక్‌షా, ముస్తఫా, షకీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులు.. : రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర 4వ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ సత్తా చాటారు. కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి అన్ని విభాగాల్లో 180 మంది క్రీడాకారులు తరలివచ్చారు. కటాస్, కుమ్మితే పోటీల్లో తమ ప్రతిభను చూపి బహుమతులను అందుకున్నారు.

రూ.1.10 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ



కొర్రపాడులో వినాయక లడ్డూ వేలం పాట నిర్వహిస్తున్న బాలవినాయక కమిటీ సభ్యులు

కొర్రపాడు (రాజుపాళెం) : మండలంలోని కొర్రపాడులో బాల వినాయక స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను ఆదివారం వేలం వేశారు. మండల తెదేపా ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి రూ. 1.10 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. గ్రామ చావిడిలో నిర్వహించిన ఈ వేలం పాటను చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. గతేడాది బి. వెంకటకొండారెడ్డి రూ. 1.25 లక్షలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. ఈసారి రూ. 15 వేలు తగ్గింది.



TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the



Writer:
V. Padma Priya
Senior Teacher

polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = −3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21$c m

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 − 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 − 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహిసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అస్సాం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతి వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతర రత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌ఓపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌ఓపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్రతికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-డి	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకు ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయిరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే
మనిషికి విజయం విలువ
తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు
చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న


సముద్రము మధ్యలో ఏముంటుంది?

అదిఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a



b



c



ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.




1



2

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్నది దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారీకి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

తెదేపాలో కొరవడిన 'సమన్వయం'

బద్వేలు, రైల్వేకోడూరు, ప్రొద్దుటూరు నాయకుల సిగపట్లు * హౌసింగ్ పీడీపై నాయకుల ధ్వజం * ఓట్లున్న వారే నాయకుడు




హాజరైన వివిధ నియోజకవర్గాల బాధ్యులు.. సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, జిల్లా అధ్యక్షుడు

అరవిందనగర్, (న్యూస్‌టుడే, కడప): జిల్లా తెలుగుదేశం పార్టీలో నాయకుల మధ్య మరోమారు సిగపట్లు, గ్రూపులు బట్టబయలయ్యాయి. వర్గ రాజకీయాలు సమన్వయ కమిటీ సమావేశంలో తేటతెల్లమయ్యాయి. బద్వేలు, రైల్వేకోడూరు, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లోని గ్రూపు నాయకుల మధ్య వాడివేడిగా చర్చలు జరిగాయి. మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ దొరబాబు నాయకులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. జిల్లా సమన్వయక కమిటీ సమావేశానికి శాసనమండలి సభ్యుడు జమ్మలమడుగు నాయకుడు రామసుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గైర్హాజరు కావడం ప్రస్తావనార్హం.

● తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయక కమిటీ సమావేశం ఆదివారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జరిగింది. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బాధ్య మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మరో మంత్రి ఆదినారాయణరెడ్డి, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, పార్టీ బాధ్యులు దొరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నర్సింహారెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తదితర నేతలు మాట్లాడుతూ.. వృద్ధాప్య పింఛన్ల విషయంలో 60 ఏళ్లకే నిర్ధరించేలా జిల్లా నుంచి ప్రతిపాదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో లింగారెడ్డి, వరదరాజులరెడ్డి మధ్య కాసేపు మాటామాట పెరిగింది. గ్రూపులను ప్రోత్సహించవద్దంటూ ఇరువురు తీవ్రంగా మాట్లాడినట్లు సమాచారం. పరోక్షంగా మంత్రి ఆదినారాయణరెడ్డి ఓ ప్రజాప్రతినిధిని ఉద్దేశించి మాట్లాడినట్లు తెలుస్తోంది. ఓట్లున్న వారే నాయకుడని ఆ విధంగా వెళ్దామని వచ్చే ఎన్నికల్లో వారికే స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. తాను ఈ విషయంలో జోక్యం చేసుకుంటే మరింత వివాదంగా మారుతుందని భావించిన ఆ ప్రజాప్రతినిధి మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో బద్వేలు ఎమ్మెల్యే జయరాములు మాట్లాడుతూ.. తాను దళిత ఎమ్మెల్యేనని అందుకే ఆమె చిన్నచూపు చూస్తున్నారని మంత్రుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తన మాటకు చెల్లుబాటులేదని అంతా ఆమె చెప్పినట్లే జరుగుతోందని పేర్కొన్నారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే లేకపోవడంతో మంత్రులు సర్దిచెప్పి సమస్యలకు పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. రైల్వేకోడూరులో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, విశ్వనాథం నాయుడు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. అసలు కార్యకర్తలనే పట్టించుకోరని తిరుపతిలో సంసారం ఉంటూ ఇక్కడి సమస్యలను పట్టించుకోవడంలేదని నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. అదే సమయంలో శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి కూడా పలు అంశాలను లేవనెత్తినట్లు తెలుస్తోంది. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోనూ ఇప్పుడు ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డిలకు గట్టి పోటీ ఇస్తున్నామని అంతేగాకుండా కేసులు మోసి జైలుకు కూడా వెళ్లిన పరిస్థితుల్లో పార్టీని నమ్ముకుని ఉన్నామని కానీ కొన్ని సమస్యలు పరిష్కారం కావడంలేదన్నట్లు విశ్వసనీయ సమాచారం.

విజయవాడలో గ్రూపు రాజకీయాలకు తెర

జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య ఉన్న గ్రూపులకు త్వరలోనే విజయవాడలో జరిగే సమావేశంలో చెక్‌పెట్టేస్తామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇలా సమావేశంలో ఒకరి గురించి ఒకరు మాట్లాడుకుంటే బాగుండదని అందుకోసమే విజయవాడలో వ్యక్తిగతంగా నియోజకవర్గాల వారీగా సమావేశం నిర్వహించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రూపు రాజకీయాలు లేకుండా చేస్తామని మంత్రులు నాయకులకు ఉద్బోధించినట్లు తెలుస్తోంది.

● **పది నుంచి ఇంటింటికీ తెదేపా:** సెప్టెంబరు పదో తేదీ నుంచి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని జిల్లా బాధ్య మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేసేలా చూడాలని కోరారు. కొంతమంది నాయకులు అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తోంది. కొన్ని ముఖ్య కార్యక్రమాలను పూర్తి చేసి తర్వాత ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం చేపడితే బాగుంటుందని తెలిపినట్లు సమాచారం.

గృహ నిర్మాణశాఖ పీడీపై యుద్ధం : గృహ నిర్మాణ శాఖ జిల్లా పథక సంచాలకులు ప్రసాద్ తీరును నాయకులంతా దుయ్యబట్టారు. అయితే బత్యాల చెంగల్రాయుడు మాత్రం ఆయనకు మద్దతుగా ఉండటం మరింత ఉద్రిక్తతకు దారి తీసినట్లు తెలుస్తోంది. మమ్మల్ని అణచివేయడం సరిపోయిందనుకుంటే ఇపుడు అధికారుల వంతు కూడా వచ్చిందా అంటూ పలువురు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే పీడీ ప్రసాద్‌ను బదిలీ చేయాల్సిందేనని లేకపోతే సస్పెండ్ చేయాలని కోరినట్లు సమాచారం.

ఎమ్మెల్సీ, విప్ గైర్హాజరు

జిల్లా సమన్వయక కమిటీ సమావేశానికి జమ్మలమడుగు నియోజకవర్గ నేత శాసనమండలి సభ్యుడు రామసుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గైర్హాజరయ్యారు. ప్రభుత్వ విప్ తాను సమావేశానికి రాలేనంటూ ముందుగా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. రామసుబ్బారెడ్డి హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. కడప నగరానికి చెందిన దుర్గాప్రసాద్ సమావేశం ముగిసే ఆఖరి నిమిషానికి ముందుగా హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్సీ బీటెక్ రవి, మాజీ కేంద్రమంత్రి సాయిప్రతాప్, మాజీ మంత్రి బ్రహ్మయ్య, పుత్తా నర్సింహారెడ్డి, విజయజ్యోతి, సుధాకర్‌యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● మంత్రికి ఘన స్వాగతం.. జిల్లా పర్యటనకు వచ్చిన వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. మంత్రి సోమిరెడ్డితో పాటుగా రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ విజయవాడ నుంచి విమానంలో కడపకు రాగా ఎమ్మెల్సీ బీటెక్ రవి, అధికారులు రాగూర్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, కడప ఆర్డీవో చిన్నరాముడు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా ఆర్అండ్‌బీ అతిథి గృహానికి చేరుకున్నారు.

బంగారు నగలు అప్పగింత

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: పొరపాటున పోగొట్టుకున్న బంగారు నగలను పోలీసులు తిరిగి బాధితునికి అప్పగించారు. కడప చిన్నచౌకు ఠాణా పరిధిలోని మోర్ మార్కెట్ వద్ద ఎన్జీవో కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ పొరపాటున 13 తులాల బంగారు నగలున్న బ్యాగును పోగొట్టుకున్నాడు. ఆ బ్యాగును అక్కడే ఉన్న రిక్షా వాలా తీసుకున్నాడు. కానీ అతను బ్యాగులో ఏమున్నాయో చూడలేదు. బాధితుడు ఇంటికి వెళ్లి చూసుకోగా బంగారు నగలున్న బ్యాగు కనిపించలేదు. వెంటనే పోలీసులకు వచ్చి ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే సీసీ పుటేజీలను పరిశీలించగా రిక్షావాలా తీసుకున్నట్లు గుర్తించారు. పోలీసులు వెంటనే రిక్షావాలాను గుర్తించి అతని వద్ద ఉన్న బ్యాగును తీసుకొచ్చారు. బాధితున్ని పిలిపించి అతనికి పోగొట్టుకున్న 13 తులాల బంగారు నగలను తిరిగి ఇచ్చారు. దీంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, ఎస్సై మోహన్ ఉన్నారు.



13 తులాల బంగారు నగలను బాధితునికి అప్పగిస్తున్న చిన్నచౌకు పోలీసులు

ప్రయాణికులతో కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండు

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): వినాయక చవితి పండగ కోసం సొంత ఊళ్లకు వచ్చిన వారందరు తిరుగు ప్రయాణమై బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు కడప ఆర్టీసీ బస్టాండు ఆదివారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. రోజు వారీగా నడిపే బస్సులు కాకుండా అదనంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. బెంగళూరుకు 22, చెన్నైకు 4, హైదరాబాదుకు 3, విజయవాడకు 4 చొప్పున ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రయాణికుల రద్దీ పెరిగే కొద్దీ మరిన్ని అదనపు బస్సు సర్వీసులను నడుపుతామని ఆర్టీసీ డిపో మేనేజరు గిరిధర్‌రెడ్డి చెప్పారు. అలానే తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, అనంతపురం ప్రాంతాలకు వెళ్లే వారి కోసం కూడా అదనపు బస్సు సర్వీసులను నడుపుతున్నామని తెలిపారు.

ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసులకు కౌంటర్లు

బద్వేలు, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎనిమిది ఆర్టీసీ డిపోల పరిధిలో పది ఏఎన్ఎల్ పార్సిల్, కొరియర్ సర్వీసులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ డిప్యూటీ సీటీఎం కిషోర్ పేర్కొన్నారు. బద్వేలు ఆర్టీసీ బస్టాండులో ఆదివారం ఏఎన్ఎల్ పార్సిల్, కొరియర్ సర్వీసు కౌంటరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఈ సేవలను నిర్వహించటం వల్ల ఏటా రూ. 150 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. ప్రైవేటు సంస్థల కంటే ఆర్టీసీ అందించే ఈ సేవలకు 25 శాతం రుసుము తక్కువగా ఉంటుందని ఇదే సందర్భంలో జవాబుదారీగా రవాణా చేస్తామని తెలిపారు. పార్సిల్, కొరియర్ అందించిన ఏడు గంటల వ్యవధిలో గమ్యస్థానం చేర్చుతామని తెలిపారు. జిల్లాలోని 51 మండలాల్లో ఏఎన్ఎల్ పార్సిల్, కొరియర్ సేవలకు ప్రతినిధులను నియమించనున్నట్లు చెప్పారు. ఆసక్తికలవారు సంస్థకు ఐదు వేలు డిపాజిట్ చెల్లించి నమోదవచ్చన్నారు. ప్రతి సేవలకు ఐదు రూపాయల కమీషన్ ఇస్తామన్నారు. విరమించుకునే సమయంలో డిపాజిట్ తిరిగి ఇస్తామన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఏటీఎం కృష్ణమూర్తి, బద్వేలు ఆర్టీసీ డీఎం రామసుబ్బయ్య, ఎస్సీఐ పెద్దిరాజు, వ్యాపారి జూటూరు నాగరాజు, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఐఎం రావు తదితరులు పాల్గొన్నారు.



ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసును ప్రారంభిస్తున్న కడప ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కిషోర్

తెలుగుభాష పరిరక్షణకు ప్రతినబూనాలి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తెలుగు బిడ్డ స్వర్గీయ గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మాతృభాషా దినోత్సవాన తెలుగు భాషా పరిరక్షణకై ప్రతిన పూనాలని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. కడప నగరంలోని మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తెలుగువాడే తెలుగుభాషకు శత్రువుగా తయారవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంగ్ల భాషపై అతి వ్యామోహం చూపడం వల్లే తెలుగు నానాటికీ అంతరిస్తూ విలువను కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష సమాజానికి దిశానిర్దేశం చేసే గొప్ప సంపద అని కొనియాడారు. దారి తప్పుతున్న మానవులను మంచి మార్గం వైపు మళ్లించే మహత్తర శక్తి ఒక మాతృభాషకు మాత్రమే ఉందన్నారు. తెలుగును పరిపాలనా భాషగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేసిన సూచన ప్రశంసనీయమన్నారు. పురపాలక పాఠశాలలో మాతృభాష మాధ్యమాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను ప్రతి తెలుగువాడు ఖండించాలన్నారు.

అఖిల భారత సదస్సు గోడపత్రాలు ఆవిష్కరణ

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: సెప్టెంబరు 2, 3తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్‌హాల్‌లో జరిగే ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేత అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు పి. రెడ్డెయ్య, కార్యదర్శి సి. వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆర్. రవిశంకర్, అంబేడ్కర్ సంఘం నాయకుడు ఎం. రవిశంకర్ పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవోహోంలో ఆదివారం అఖిల భారత సదస్సు గోడపత్రాలను వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో ప్రభుత్వం అణిచివేతను తీవ్రంగా ఉందన్నారు. దేశంలో ఉన్న అపార ఖనిజ సంపద కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టడానికి వ్యతిరేకిస్తున్న లక్షలాది గిరిజనులు పోరాటం చేస్తుంటే వారిని ఎన్‌కౌంటర్ పేరుతో హతమారుస్తున్నారన్నారు. హైదరాబాదులో జరిగే ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న పౌరహక్కుల సంఘం నాయకులు

ముస్లింలు ఐక్యంగా ఉద్యమించాలి



వేదికపై ప్రార్థన చేస్తున్న ముస్లిం ప్రతినిధులు

అరవిందనగర్, (న్యూస్‌టుడే, కడప): సమాజంలో ముస్లింలు ఆర్థిక, విద్య, సామాజిక రాజకీయ రంగాల్లో తక్కువగా ఉందని అందుకోసం ముస్లింలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు ముస్లిం నేతలు పిలుపునిచ్చారు. నగరంలోని అల్మాస్‌పేటలో ఉన్న ఇనాయత్‌ఖాన్ తాలీం ఆవరణలో ముస్లిం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ గౌస్‌పీర్ ఆధ్వర్యంలో ముస్లింల సమైక్య శంఖారావం జరిగింది. కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా, హిందూపురం మాజీ ఎంపీ నిజాం, కర్నూలు మాజీ ఎమ్మెల్యే గఫూర్,ప్రొద్దుటూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ ముక్తియార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇకనుంచైనా ముస్లింలు మేల్కొనకపోతే సమాజం ఉనికే ముప్పువాటిల్లుతుందని ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.